# TDP-led NDA decides not to contest Visakhapatnam MLC by-election



The TDP-led NDA in Andhra Pradesh on Tuesday decided not to contest the MLC bye-election for the Visakhapatnam Local Authorities constituency.

The decision was taken by the TDP president and Chief Minister N Chandrababu Naidu, who conveyed the same to the party and alliance leaders during a teleconference. CM Naidu is understood to have told the TDP leaders that winning the election was not a big issue but the alliance would act with dignity.

Leaders of TDP's partners Jana Sena Party (JSP) and BJP backed CM Naidu's decision to stay away from the by-election to the Legislative Council. CM Naidu took the decision after a six-member committee constituted by him submitted its report.

The committee comprising leaders from the TDP, JSP and BJP held consultations with the leaders at the ground level. Tuesday (August 13) is also the last date for filing nominations for the bypolls. Former Minister Botsa Satyanarayana on Monday filed his papers as the candidate of the YSR Congress Party (YSRCP).

The name of Byra Dileep Chakravarthy as the NDA candidate was doing the round in political circles. However, the TDP chief decided not to field the candidate. Out of a total 838 electors (Corporators, Councillors, ZPTCs and MPTCs) in the combined Visakhapatnam District local authorities, more than 500 belong to the YSRCP and it is confident of winning the election.

A section of the alliance leaders were of the view that if they field a candidate, local bodies representatives belonging to the YSRCP would support the ruling coalition as this would enable them to take up development works in their respective areas. The bypoll to the MLC seat is scheduled to be held on August 30 to fill the vacancy arising out of the disqualification of Chennuboina Srinivasa Rao.

Srinivasa Rao, whose real name is Vamsi Krishna Yadav, was disqualified as MLC by the Council Chairman in March under the anti-defection law after he quit YSRCP to join JSP. Srinivasa Rao was elected to the Assembly on a JSP ticket from Visakhapatnam South constituency in the May 13 elections.

Two nominations have been filed so far for the bye-election. While Botsa Satyanarayana filed the nomination as YSRCP candidate, Sheikh Shafiullah filed the papers as an Independent. One of the senior most leaders of YSRCP, Botsa Satyanarayana served as the Minister for Municipal Administration and Urban Development and Human Resources development in the previous YSRCP government headed by Jaganmohan Reddy.



RNI No: APBIL/2013/48587

THE SOUTH9
NATIONAL MONTHLY

Volume : 12 | Issue : 08 | BILINGUAL | August 2024 | Rs.: 10/-

*Publisher & Editor*
**Chakravarthy Manapati**

*Chief Executive Officer* **Kiran K.**

*Chief Advisor* **S.V. Prasad**

*Chief in Admin* **Sirisha Manapati**

*Legal Advisor*
**M. Soloman Raju B.A., B.L.**

*Chief Reporter* **Nikitha Chowdary**

*Photographer(Cinema)*
**R.K.Chowdary**

*Cultural (Nellore)* **Vijay Kumar**

*Photographer* **Jagadeesh**

*Correspondent (Nellore)* **M. Anil**

*Correspondent (Vijayawada)*
**B. Rathna Sekhar**

*Correspondent (Vizag)* **Malli Kiran**

*Correspondent (Chennai)* **M. Mani**

*Correspondent (Bengalore)*
**Reddy Sunil Kumar**

e-mail: thesouth9@gmail.com
Ph: 8519823999

# లోపలి పేజీల్లో...

నేతన్నల జీవితాల్లో వెలుగులు నింపుతాం 05
క్యూఆర్ కోడ్‌తో పాస్ పుస్తకాలు 08
మా స్థానంలో కూర్చోండి.. 10
కుప్పం మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ 11
భక్తులకు అందుతున్న సౌకర్యాలను భక్తులను అడిగి తెలుసుకున్న 15
వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తు సరఫరా 16
పేదవాడి సొంతింటి కల తెలుగుదేశంతోనే సాధ్యం 17
తిరుమలలోని అన్ని హెూటళ్లలో వ్యర్థాలను పారవేసేందుకు రెండు బిన్ల వ్యవస్థ తప్పనిసరి 19
పెద్దిరెడ్డి చెరలో 236 ఎకరాలు – ఒక్కొక్కటిగా వెలుగుచూస్తున్న అక్రమాలు 20
అడ్డగోలు జి.ఓ లతో సాక్షి మీడియాకి రూ.403 కోట్ల లబ్ది 22
ఆర్టీఐని బతకనివ్వరా?! 28
వారెవ్వా... కలెక్టర్! 30
**Andhra Pradesh Governor,CM extend Independence Day greetings** 31
**TDP-led NDA decides not to contest Visakhapatnam MLC by-election** 34

Published by: **Manapati Chakravarthy**, D.No. 26/1/376, B.V.Nagar, Nellore. S.P.S.R. Nellore Dist. Andhra Pradesh.
Editor: **Karavadi Satya Sai Krishna**, D.No. 26/2/918, Second Street, Savithri Nagar, A.K.Nagar Post, Nellore. S.P.S.R. Nellore Dist. Andhra Pradesh
Printed by: **Tirupati Murali Krishna, Padmasri Printers**, K.A.C. Plaza, R.R. Street, Nellore. S.P.S.R. Nellore Dist. Andhra Pradesh

# సంపాదకీయం

యునైటెడ్ నేషన్స్ ఆఫీస్ ఆన్ డ్రగ్స్ అండ్ క్రైమ్ (యుఎన్ఒడిసి)-2021 నివేదిక ప్రకారం 2019లో 27.5 కోట్ల మంది మాదకద్రవ్యాలను ఉపయోగించారు. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో మాదకద్రవ్యాల వినియోగం మరింత వేగంగా పెరుగుతున్నది. గంజాయి అత్యంత విస్తృతంగా వినియోగించే డ్రగ్ అని నేషనల్ క్రైమ్ బ్యూరో (ఎన్సిబి) సర్వేలు చెబుతున్నాయి.

ఎన్నికల ముందు విశాఖపట్నం పోర్టులో నుమారు రూ.50 వేల కోట్ల విలువ చేసే 25 వేల కిలోల డ్రగ్స్ కంటైనర్ పట్టుబడింది. ఈ మాదకద్రవ్యాల కంటైనర్ వెనుక వున్నది మీరంటే మీరని అధికార ప్రతిపక్షాలు నాడు ఒకరి మీద ఒకరు విరుచుకు పడ్డాయి. ఈ కంటైనర్ బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలైన పురంధేశ్వరి బంధువులకు సంబంధించిన కంపెనీ నుండి ఆర్డర్ చేయబడిందని ఆరోపణలు వచ్చాయి. ఇంత జరిగిన తరువాత ఎన్నికల అనంతరం దీని గురించి ఎవరూ ప్రస్తావించడం లేదు. ఆంధ్రప్రదేశ్‌లో గంజాయి అక్రమ రవాణా విచ్చలవిడిగా పెరుగుతుందని సర్వేలే చెబుతున్నాయి. ఎన్సిబి నివేదిక ప్రకారం ఒక సంవత్సరంలో పట్టుబడ్డ మొత్తం గంజాయి 7,49,761 కేజీలు కాగా ఆంధ్రప్రదేశ్‌లో పట్టుబడ్డది 2,00,888 కేజీలు. అంటే మొత్తం గంజాయిలో 26 శాతం ఆంధ్రప్రదేశ్ లోనే పట్టుబడింది. అంటే దానర్ధం ఎక్కువ గంజాయి అక్రమ రవాణా మన రాష్ట్రంలో జరుగుతుందనేది వాస్తవం. ఆంధ్రప్రదేశ్, ఒడిస్సా సరిహద్దు ప్రాంతంలో ఎక్కువగా గంజాయి సాగు జరుగుతుంది. ఎందుకంటే అక్కడ ఉన్న అటవీ ప్రాంతం ఈ సాగుకు భౌగోళికంగా సహకరస్తుంది.

స్థానిక ప్రజాప్రతినిధుల, ప్రభుత్వ అండదండలు లేకుండా గంజాయి సాగు చెయ్యడం, అక్రమ రవాణా సాధ్యం కాదు. గంజాయి సాగుతోబాటుగా వినియోగించే వారి సంఖ్య (ముఖ్యంగా 16 నుండి 25 సంవత్సరాల మధ్య వయస్కుల సంఖ్య) పెరుగుతున్నది. చాలా చోట్ల స్కూల్ పిల్లల చేతుల్లోకి కూడా గంజాయి వచ్చి చేరుతున్నదంటే ఈ మహమ్మారి ఎంతలా విస్తరించిందో అర్ధం అవుతుంది. ఈ మాదకద్రవ్యాల పంపిణీలో సోషల్ మీడియా నేడు కీలక పాత్ర పోషిస్తున్నది. సోషల్ మీడియా ద్వారా డ్రగ్స్ వినియేగించేవారు కేవలం సరుకు కొనేవారిగానే కాక దాన్ని విస్తరించేవారిగా కూడా ఉ ంటారు. నూతన ఆర్థిక ఆవిష్కరణలు, మొబైల్ చెల్లింపులు, డిజిటల్ కరెన్సీ వంటి సాంకేతిక పరిజ్ఞానం ఈ విస్తరణకు తోడైంది. మారు మూల ప్రాంతాలకు కూడా జొమోటాలో ఫుడ్ మాదిరిగా గంజాయి, కొకైన్ వంటి మాదకద్రవ్యాలను మన చేతుల్లోకి తెచ్చి చేరుస్తున్నది.

మాదకద్రవ్యాల అక్రమ రవాణాను వ్యవస్థీకృతం చెయ్యడం వలన హింస పెరుగుతున్నది. రాష్ట్రంలో జరిగిన అధిక నేరాలు, హత్యలు డ్రగ్స్ మత్తులో ఉన్నప్పుడు చేసినవే. మత్తు పదార్థాలకు అలవాటు పడ్డవారు సరైన సమయంలో డబ్బులు లేకపోవడంతో దొంగతనాలకు, హత్యలకు పాల్పడుతున్న ఘటనలున్నాయి. దీన్ని అరికట్టాల్సిన ప్రభుత్వం తాము అధికారంలోకి వస్తే మద్యం లేకుండా చేస్తామని చెప్పి నేడు మద్యాన్ని ఏరులై పారిస్తున్నది. దాన్ని రాజకీయ, ఆర్థిక అవసరాలకు ఉపయోగించుకుంటున్నది. మాదకద్రవ్యాల అక్రమ రవాణాను పెంచిపోషిస్తుంది. మాదకద్రవ్యాల అక్రమ రవాణా అనేది రాజకీయ, ఆర్థిక, సామాజిక, భద్రత ఇలా అన్నింటితో ముడిపడి ఉంటుంది. కాబట్టి దీన్ని అరికట్టాలంటే మాదకద్రవ్యాలకు సంబంధించిన సాగు, ఉత్పత్తి, తయారీ, రవాణా, పంపిణీ, అమ్మకం ఇలా అన్ని దశలను పరిష్కరించాలి. పోర్టులు, రైల్వేలు, ఎయిర్‌లైన్స్ వంటి రవాణా వ్యవస్థలన్నీ ప్రైవేటీకరణ చేయడం వలన ఇది మరింత కష్టం అవుతుంది. దీనికి ఉన్న ఏకైక మార్గం ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించడం. లేకుంటే రాష్ట్రంలో ప్రజలు ముఖ్యంగా విద్యార్థులు, యువకుల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడుతుంది.

**ఎడిటర్**



previous government.

The return of Janmabhoomi Committees and the neglect of crop insurance premiums have further compounded the challenges faced by people, the former CM said. He listed out the failures of the TDP Coalition government in the fields of education and health.

He also raised concerns about the decline in law and order, accusing CM Naidu of fostering a governance style that encourages vendettas and destabilises rural communities.

He warned that these injustices were fuelling public anger, which he believes will lead to a YSRCP victory in the next elections. Mentioning his personal experiences, including 16 months of imprisonment, Jagan Mohan Reddy emphasised the importance of resilience and integrity in the face of adversity. He assured that the YSRCP, driven by values and trust, would continue to work with unwavering commitment to the people.

Jagan Mohan Reddy mentioned that 99 per cent of the promises made in the YSRCP's manifesto were successfully implemented during his tenure, despite the severe financial challenges posed by the COVID-19 pandemic.

Reddy emphasised that his government never made excuses and treated the manifesto as a sacred scripture. He reaffirmed his belief that the good work done by the YSRCP would not go unnoticed and expressed confidence that the party will regain power in the next elections.

Meanwhile, the YSRCP has intensified its preparations for the MLC bye-election. The party has fielded former minister Botsa Satyanarayana for the bypoll being held to fill the vacancy arising out of the disqualification of Chennuboina Srinivasa Rao.

Srinivasa Rao, whose real name is Vamsi Krishna Yadav, was disqualified as MLC by the Council Chairman in March under the anti-defection law after he quit YSRCP to join Jana Sena Party.

The TDP-led NDA on Tuesday decided to stay away from the bypoll. Out of total 838 electors (Corporators, Councillors, ZPTCs and MPTCs) in the combined Visakhapatnam district local authorities, more than 500 belong to YSRCP and it is confident of winning the election.

## Tirumala ghat roads: Entry of two-wheelers to be restricted

The Tirumala Tirupati Devasthanams (TTD) has decided to restrict the movement of two-wheelers on both the ghat roads, with such vehicles to be allowed only from 6 am to 9 pm till September 30.


The restriction comes into force with immediate effect from Monday, August 12 onwards. The decision was taken in view of the safety of the devotees.

According to the Deputy Conservator of the Forests, TTD, the months of August and September happen to be the peak breeding season for wild animals.

As such, the wild animals were often seen crossing roads along the First Ghat Road.

To avoid human-animal conflict and in the interests of both the devotees and the wild animals, the TTD has decided to allow two-wheelers to ply on both the first and second ghat roads only from 6 am to 9 pm till September 30. The TTD in a press release appealed to the devotees to make note of the change in timings and co-operate with the management.

# Unfulfilled promises by TDP leading to public dissatisfaction says YSRCP





## President Jagan

Jagan Mohan Reddy lashed out at the Naidu government for the discontinuation or mismanagement of key programmes launched by the YSRCP government such as Rythu Bharosa, Amma Vodi, zero-interest loans, Vidya Deevena (fee reimbursement), Matsyakara Bharosa, and Vahana Mitra

YSR Congress Party (YSRCP) President, YS Jagan Mohan Reddy on Tuesday said that unfulfilled promises by the TDP-led NDA government in Andhra Pradesh have led to significant public dissatisfaction within just two-and-a-half months of the new government taking office.

The former Andhra Pradesh chief minister slammed Chief Minister N Chandrababu Naidu for misleading people with false promises during the elections, such as unemployment allowances for the youth. Jagan Mohan Reddy was addressing a meeting of YSRCP public representatives from Madugula, Anakapalli, and Chodavaram constituencies as part of the party's preparations for the August 30 bye-election to the Legislative Council from the Visakhapatnam Local Authorities constituency.

Jagan Mohan Reddy lashed out at the Naidu government for the discontinuation or mismanagement of key programmes launched by the YSRCP government such as Rythu Bharosa, Amma Vodi, zero-interest loans, Vidya Deevena (fee reimbursement), Matsyakara Bharosa, and Vahana Mitra, which were consistently delivered during the



# నేతన్నల జీవితాల్లో వెలుగులు నింపుతాం




- చేనేత వస్త్రాలపై జీఎస్టీ రద్దుకు ప్రయత్నాలు
- నెలలో ఒక రోజు చేనేత వస్త్రాలు ధరించి నేతన్నలను ప్రోత్సహిద్దాం
- గత ప్రభుత్వం చేనేతలకు ఇచ్చే ప్రోత్సాహకాలన్నీ రద్దు చేసింది
- ఐదేళ్ల పాలనలో ఏ శాఖలో చూసినా విధ్వంసమే కనిపిస్తోంది
- ఫోటోలకు వందల కోట్లు తగలేసిన గత ప్రభుత్వం..చేనేతల సంక్షేమంపై దృష్టి పెట్టలేదు.
- చేనేత కార్మికుల గృహాలకు సౌరవిద్యుత్ సదుపాయం కల్పిస్తాం
- ఆగస్టు 15 నుండి మళ్లీ అన్న క్యాంటీన్లు
- రాష్ట్రంలోని ప్రాజెక్టుల్లో జలకళ సంతోషకరం
- సీఎం నారా చంద్రబాబు నాయుడు
- విజయవాడలో జాతీయ చేనేత దినోత్సవంలో పాల్గొన్న సీఎం
- తన సతీమణి భువనేశ్వరికి రెండు చీరలు కొనుగోలు చేసిన సీఎం చంద్రబాబు

నెలలో ఒక రోజు అందరం చేనేత వస్త్రాలు ధరించి చేనేత కార్మికుల ప్రగతికి తోడ్పాటును అందిద్దామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు పిలుపునిచ్చారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా విజయవాడ మేరీస్ స్టెల్లా కళాశాలలో జరిగిన వేడుకల్లో సీఎం పాల్గొన్నారు. ఎగ్జిబిషన్ లో ఏర్పాటు చేసిన చేనేత వస్త్రాల మాల్ ను సందర్శించారు. కార్మికుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చేనేత కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు. 'టీడీపీ ఆవిర్భావం నుంచి అన్ని వేళలా చేనేతలు అండగా నిలిచారు. చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించడం నా బాధ్యత. మా ప్రభుత్వం చేనేత కార్మికులకు పూర్తి అండగా ఉంటుంది. నాడు స్వాతంత్ర్యోద్యమంలో స్వదేశీ వస్త్రాలను ప్రోత్సహించడం ఒక ఉద్యమంలా జరిగింది. అది అంతిమంగా క్విట్ ఇండియా ఉద్యమానికి దారితీసింది.

2015లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, నాడు సీఎంగా ఉన్న నేను చేనేత అంతర్జాతీయదినోత్సవానికి శ్రీకారం చుట్టాం. రాష్ట్రంలో చేనేత కార్మికులందరికీ ఒక భరోసా కల్పిండం కోసం నేను ఈ రోజు ఇక్కడికి వచ్చానను. గత ప్రభుత్వం నేతన్న నేస్తం అని చెప్పి నేత కార్మికుడికి రూ. 24 వేలు ఇచ్చేసి దాంతోనే అంతా బాగుపడిపోతారని అనుకున్నారు. మీకు రావాల్సిన అన్ని రకాల పథకాలను రద్దు చేశారు. ఆప్కో ద్వారా చేసే చేనేత వస్త్రాల కొనుగోళ్లు ఆపేశారు. నూలు, రంగులపై ఇచ్చే రాయితీలు తీసేశారు. అన్ని రకాల రుణాలు తీసేసి చేనేత కార్మికులు పొట్ట కొట్టారు. గత ప్రభుత్వం పోతూ పోతూ చేనేత రంగానికి, కార్మికులకు రూ. 266 కోట్లు అప్పు పెట్టి వెళ్లిపోయింది." అని సీఎం విమర్శించారు.

## రుణ మాఫీ చేసి ఆదుకున్నాం

చరిత్ర ఒకసారి గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది. టీడీపీ అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా చేనేత కార్మికుల కోసం అవిశ్రాంత పోరాటం చేసింద. 2007లో చేనేతలకు రూ. 372 కోట్ల రుణాలు మాఫీ చేయకుండా ఆనాటి ప్రభుత్వం మోసం చేస్తే పోరాడాం. మా తమ పోరాట ఫలితంగా 2009లో ముఖ్యమంత్రి రోశయ్య రూ. 109 కోట్లు రుణాలు మాఫీ చేశారు. టీడీపీ అధికారంలోకి రాగానే చేనేతలకు రూ. 110 కోట్లు రుణాలు మాఫీ చేసి చేనేతలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామన్నారు. 2014లో చేనేతలకు రూ. 250 కోట్లు బడ్జెట్ కేటాయించాం. 90,795 చేనేత కుటుంబాలకు వంద యూనిట్లు కరెంటు ఉచితంగా ఇచ్చాం. చేనేత కార్మికులకు చిన్న వయసులోనే అనారోగ్య సమస్యలు వస్తున్నాయని తెలిసీ 50 ఏళ్లకే పింఛన్లు ఇచ్చిన ఘనత కూడా టీడీపీదే. నూలు, రంగులపైన సబ్సిడీ 20 శాతం ఉంటే దాన్ని 40 శాతానికి పెంచాం. మగ్గాలపై 50 శాతం రాయితీ ఇచ్చి రూ. 80 కోట్లు ఖర్చు చేశాం. 70 వేల మంది చేనేత కార్మికులకు మోటరైజ్డ్ జకార్డ్ లిఫ్టింగ్ సదుపాయం కల్పించామన్నారు. చేనేత పరిశ్రమ పట్ల, చేనేతల పట్ల మాకున్న శ్రద్ధకు ఇది నిదర్శనం చేనేతలకు ఇచ్చిన అన్ని హామీలు నిలబెట్టుకుంటాం" అని సీఎం స్పష్టం చేశారు.

## బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం

రాష్ట్రంలో బీసీల రక్షణ కోసం ఒక ప్రత్యేక చట్టాన్ని తీసుకొస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. బీసీల్లో చాలా ఉప కులాలున్నాయని, వారంతా చాల వెనుకబడి ఉన్నారని, ఎక్కువ మంది కుల వృత్తులపైనే ఆధారపడి జీవిస్తున్నారని వారందర్నీ ఆదుకుంటామన్నారు. బీసీ సబ్ ప్లాన్ ద్వారా రూ. 1.50 లక్షల కోట్లు ఖర్చు చేస్తామని తెలిపారు. తద్వారా బీసీ జీవితాల్లో వెలుగులు నింపుతామన్నారు. స్థానిక సంస్థల్లో మళ్లీ బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు తీసుకొస్తామన్నారు. చట్టసభల్లో వెనుకబడిన వర్గాలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేలా అసెంబ్లీలో తీర్మానం చేస్తామని, ఇది పార్లమెంటులో చట్టమయ్యేంత వరకు బీసీల తరపున పోరాటం చేస్తామని తెలిపారు. నామినేటెడ్ పోస్టుల్లో కూడా బీసీలకు ప్రాధాన్యమిస్తామని చెప్పారు. టీడీపీ రాష్ట్ర పార్టీ అధ్యక్ష, అసెంబ్లీ స్పీకర్ ఇద్దరూ బీసీలేనని గుర్తు చేశారు.

## ఎక్కడ చూసినా విధ్వంసమే

చేనేత దినోత్సవం సందర్భంగా చేనేతలకు ఎన్నో చెప్పాలని అనుకున్నానని, అడిగినదానికంటే ఎక్కువ ఇవ్వడం తన స్వభావమన్నారు. కానీ గత రెండు నెలలుగా ప్రభుత్వాన్ని చూస్తుంటే బాధేస్తోందని చెప్పారు. రాష్ట్ర ఖజానాను గత ప్రభుత్వం దివాలా తీయించిదన్నారు. రూ. 10లక్షల కోట్లు అప్పు పెట్టిందని, దానికి వడ్డీ, అసలు చెల్లించడానికే ప్రతి యేటా రూ. 80వేల కోట్లు కావాలన్నారు. ఎక్కడ చూసినా విధ్వంసం, వ్యవస్థలను సర్వనాశనం చేశారన్నారు. ప్రభుత్వంలో ఇప్పుడు చూస్తున్న ఇబ్బందులను తన అనుభవంలో ఎన్నడూ చూడలేదన్నారు. అయినా సరే ఇబ్బందులున్నాయని వెనుకడుగు వేయబోయమన్నారు. సంపద సృష్టించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం తొలి రోజే 5 హామీల అమలుపై సంతకాలు చేశానని తెలిపారు. 65 లక్షల మందికి ప్రతి నెలా రూ. 2,737 కోట్లు పింఛన్లు చెల్లిస్తున్నామని, రాబోయే ఐదు ఏళ్లలో పింఛన్ల కిందే ప్రభుత్వం రూ. 1.65 లక్షల కోట్లు పంపిణీ చేయబోతోందన్నారు.

## త్వరలో చేనేత సహకార సంఘాల ఎన్నికలు

'రాష్ట్రంలోని చేనేత సహకార సంఘాల పాలకమండళ్ల కాల పరిమితి ముగిసిపోతుందని, త్వరలోనే వాటికి ఎన్నికలు నిర్వహిస్తామని ముఖ్యమంత్రి అన్నారు. అయితే చేనేత రంగ అభివృద్ధి కోసం మేలు చేసేవారినే మీరు సభ్యులుగా



# Andhra Pradesh Governor,CM extend Independence Day greetings





The Governor stated that Independence Day is both a day of remembrance and dedication. He emphasized that the sacrifices of our great freedom fighters have allowed us to enjoy the benefits of freedom. "It is a day to recommit to the noble ideals of truth, non-violence, peace, solidarity, and brotherhood that guided our national struggle for freedom," Nazeer noted in a press release from the Raj Bhavan.

Andhra Pradesh Governor S Abdul Nazeer and Chief Minister N Chandrababu Naidu extended Independence Day greetings to the people of the state on Thursday.

The Governor said Independence Day is a day of remembrance as well as dedication. The sacrifices of great freedom fighters paved the way for all of us to enjoy the fruits of freedom. "It is a day of rededication to the noble ideals of truth, non-violence, peace, solidarity and brotherhood that inspired our national struggle for freedom," said Nazeer in a press release from the Raj Bhavan.

He called on people to rededicate themselves to the cause of nation building to achieve a developed country by 2047.

The Chief Minister said people are enjoying the fruits of freedom brought forth by the sacrifices of several eminent people.

"India is a wonderful country which takes along diverse religions, tribes, castes in a united way and sets new goals every time to proceed in the path of progress," said Naidu in a post on X.

Moreover, he called on the people of the state to partner in Andhra Pradesh's reconstruction and wished for Independence Day to illuminate the lives of everyone.

# వారెవ్వా... కలెక్టర్!


పది రోజుల క్రితమే జిల్లాకు మహిళా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టారు. అల్పపీడన ప్రభావంతో జిల్లావ్యాప్తంగా వరద నీరు ఉగ్రరూపం దాల్చింది. జిల్లా కార్యాలయంలో కూర్చుని ఆదేశాలివ్వొచ్చు.. కానీ అలా చేయకుండా. వర్షం కారణంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులను స్వయంగా తెలుసుకోవాలని ప్రజల్లోకి వచ్చారు. ఆమె తెగువను చూసి వారెవ్వా.. కలెక్టర్ అనక మానరు. ఆ అధికారి మరెవరో కారు. కొత్తగా వచ్చిన ఐఏఎస్ ఆఫీసర్ వెట్రీ సెల్వి.


అల్పపీడన ప్రభావంతో ఏలూరు జిల్లా వ్యాప్తంగా వరద నీరు ఉగ్రరూపం దాల్చింది. జిల్లాకు కొత్తగా వచ్చిన ఐఏఎస్ ఆఫీసర్ వెట్రీ సెల్వి జిల్లా కార్యాలయంలో కూర్చుని మానిటరింగ్ చేయకుండా.. వర్షం కారణంగా ప్రజలు పడుతున్న సమస్యలను స్వయంగా తెలుసుకోవాలనే సంకల్పంతో శుక్రవారం వేలేరుపాడు వచ్చారు.కారు వెళ్ళలేని ప్రాంతానికి మోటార్ సైకిల్ పై వెళ్లి వరద పరిస్థితిని సమీక్షించి తీసుకోవలసిన చర్యలు గురించి హుటహుటిన ఆదేశాలు జారీ చేయటం ఆమెలో ఉన్న ధైర్య సాహసాలను తెలియజేస్తుందని చెప్పాలి. అలాగే గురువారం వేలేరుపాడు ప్రాంతంలోనే వరదలో చిక్కుకున్న వారిని సురక్షితంగా తీసుకురావటానికి హెలికాప్టర్ ను సైతం సిద్ధం చేసి జిల్లా, రాష్ట్ర ప్రజల మనసుల్లో సుస్థిర స్థానం పొందిన కలెక్టర్ వెట్రి సెల్వి ధైర్యాన్నీ ప్రజలు మెచ్చుకుంటున్నారు.





ఎన్నుకోవాలని చేనేత కార్మికులకు సూచించారు. రాష్ట్రంలో 100 ఆప్కో షో రూములున్నాయని, గత ప్రభుత్వం పెట్టిన ఆప్కో బకాయిలు కూడా త్వరలో చెల్లిస్తామన్నారు. చేనేతల ప్రతి ఇంటికి సౌర విద్యుత్తు సదుపాయం కల్పిస్తామన్నారు. చేనేత కార్మికులకు పైసా ఖర్చు కాకుండా పీఎం సూర్య ఘర్ పథకం కింద ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తామన్నారు. అవసరాలకు పోను మిగిలిన విద్యుత్ ను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. అన్ని వేళలా తనకు పార్టీకి అండగా ఉన్న చేనేత కార్మికులు తన ఆత్మబంధువులన్నారు. చేనేత వస్త్రాలపై జీఎస్టీ భారంగా ఉందని, దాన్ని తొలగించాలని చేనేత కార్మికులు కోరుతున్నారని, కేంద్రం, జీఎస్టీ కౌన్సిల్ లో కూడా ఈ విషయాన్ని ప్రస్తావించి జీఎస్టీ తొలగించేలా చేస్తామన్నారు. ఒకవేళ కేంద్రం జీఎస్టీ తొలగించడానికి ముందుకు రాకపోతే చేనేతలు చెల్లించే జీఎస్టీ మొత్తాన్ని వాళ్లకు రాష్ట్ర ప్రభుత్వమే రియింబర్స్ చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. చేనేత కార్మికులకు ఆరోగ్య బీమా చేయిస్తామని దానికి రూ.10 కోట్లు అవసరమవుతుందని అధికారులు అంటున్నారని, ఈ కార్యక్రమం కూడా చేపడతామన్నారు. రాష్ట్రంలో 64 చేనేత క్లస్టర్ల అభివృద్ధికి సమగ్ర విధానం తీసుకొస్తామన్నారు. 92,724 మంది చేనేతలకు 50 ఏళ్లకే పింఛను అందిస్తున్నామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఇప్పుడు ఆలోచన తీరు మారుతోందని, ఒకప్పుడు అందరూ ఇండస్ట్రియల్ కాటన్ దుస్తులు ధరించేవారని, ఇప్పుడు ఖద్దరు, చేనేత దుస్తులు ధరించాలని ముందుకొస్తున్నారని దీన్ని మనం ఒక అవకాశంగా తీసుకుని సరైన డిజైన్లు రూపొందించి మన ప్రతిభ నిరూపించుకుని అధిక ఆదాయం పొందే స్థితికి చేరుకోవాలన్నారు. ఈ చేనేత పరిశ్రమకు చేయూతనిచ్చే బాధ్యత ప్రభుత్వానిదన్నారు.





## సతీమణి భువనేశ్వరికి రెండు చీరలు కొనుగోలు చేసిన సీఎం


జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా మేరీస్ స్టెల్లా కాలేజీలో ఏర్పాటు చేసిన చేనేత ప్రదర్శనను ముఖ్యమంత్రి చంద్రబాబు సందర్శించారు. అక్కడ చేనేత కార్మికులతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీఎం తన సతీమణి నారా భువనేశ్వరికి ఉప్పాడ, వెంకటగిరి చీరలు కొనుగోలు చేశారు. తన సతీమణి కోసం ఎన్నడూ చీరలు కొనలేదని, ఎందుకో ఇక్కడికి రాగానే భువనేశ్వరి గుర్తుకు వచ్చారని, అందుకోసం ఆమెకు రెండు చీరలు కొన్నానని సరదాగా అన్నారు. తాను ఎమ్మెల్యే అయినప్పుడు పొందూరు ఖద్దరు బాగా ఇష్టపడేవాడినని గుర్తు చేశారు

# క్యూఆర్ కోడ్‌తో పాస్ పుస్తకాలు

## అక్టోబర్ 1నుంచి కొత్త మద్యం విధానం.. ఏపీ క్యాబినెట్ నిర్ణయాలివే


అమరావతి : ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశం ముగిసింది. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. మంత్రివర్గం సమావేశం ముగిసిన అనంతరం మంత్రి పార్థసారథి మీడియాతో మాట్లాడారు. ఈ సమావేశంలో చర్చించిన అంశాలు, తీసుకున్న నిర్ణయాలను ఆయన వెల్లడించారు. 22ఏ సెక్షన్ కింద ఉన్న భూములకు సంబంధించి రిజిస్ట్రేషన్లు మూడు నెలల పాటు నిలిపివేస్తామని, క్యూఆర్ కోడ్‌తో కూడిన పాస్‌పుస్తకాలు ఇస్తామని వెల్లడించారు. రాష్ట్రంలో అక్టోబర్ 1 నుంచి నూతన మద్యం విధానం అమలు చేస్తామన్నారు. తక్కువ ధరకే నాణ్యమైన మద్యాన్ని అందిస్తామని తెలిపారు. జగన్ బొమ్మ, పేరు ఉన్న సర్వేరాళ్లను ఏం చేయాలనే అంశంపై చర్చించినట్లు తెలిపారు. దేశంలో ఫెర్టిలిటీ రేటు తగ్గుతోందని.. ఏపీలోనూ సంతానోత్పత్తి రేటు తగ్గుదల అంశంపై చర్చ జరిగిందని పేర్కొన్నారు.

"స్థానిక ఎన్నికల్లో ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలు ఉంటే అనర్హత వేటు నిబంధన ఎత్తివేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఈ నిబంధన ఎత్తివేసేలా చట్ట సవరణ బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. సర్వే రాళ్లపై జగన్ బొమ్మ, పేరు తొలగించాలని పలువురు మంత్రులు సూచించారన్నారు. బొమ్మల పిచ్చితో నాటి సీఎం రూ.700 కోట్లు వాడేశారని మంత్రులు అన్నారని తెలిపారు. మావోయిస్టులపై మరో ఏడాది నిషేధం విధించేలా క్యాబినెట్ తీర్మానం చేసింది. వైకాపా ప్రభుత్వం, గతంలో తెదేపా హయాంలో చేపట్టిన మద్యం విధానాలపై చర్చ జరిగింది. ఎక్సైజ్ విధానంలో అక్రమాలకు తావులేకుండా మార్పులు, చేర్పులపైనా చర్చించారు. మత్స్యకారుల ప్రయోజనాలకు విఘాతం కలిగించేలా ఉన్న 217 జీవోను రద్దు చేస్తూ కేబినెట్ తీర్మానించాం" అని పార్థసారథి తెలిపారు.



"సర్వే రాళ్లపై జగన్ బొమ్మ, పేరు తొలగించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రాజముద్ర ఉన్న కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీకి నిర్ణయం తీసుకుంది. జగన్ బొమ్మలతో ఉన్న పాస్ పుస్తకాలను వెనక్కి తీసుకోనుంది. రీ సర్వేపై క్యాబినెట్‌లో రెవెన్యూశాఖ నోట్ సమర్పించింది. దీనివల్ల తలెత్తిన వివాదాలపైనా చర్చ జరిగింది. గత ప్రభుత్వ విధానం వల్ల రీ-సర్వేపై ఆందోళన ఉందని మంత్రులు తెలిపారు. భూ యజమానుల్లో ఆందోళనతో గ్రామాల్లో వివాదాలు పెరుగుతాయని మంత్రులు అభిప్రాయపడ్డారు. రీ- సర్వే ప్రక్రియను అబేయెన్స్‌లో పెట్టాలని నిర్ణయించాం" అని తెలిపారు. "నేషనల్ మెడికల్ కమిషన్ నిబంధనలకు అనుగుణంగా విజయనగరం, రాజమహేంద్రవరం, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాలలో 150 సీట్లతో నిర్మించిన కొత్త వైద్య కళాశాలల్లో గతంలో మంజూరైన పోస్టులకు అదనంగా మరో 380 పోస్టులు భర్తీ చేయాలన్న ప్రతిపాదనను ఆమోదించింది. ఫేజ్- 2కింద పాడేరు, మార్కాపురం, పులివెందుల, ఆదోని, మదనపల్లెలో నిర్మించిన వైద్య కళాశాలల్లో 2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించి 100 సీట్లతో మొదటి సంవత్సరం ఎంబీబీఎస్ కోర్సు ప్రారంభించడానికి చేసిన ప్రతిపాదనకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. గుజరాత్‌లో ఉన్న పీపీపీ మోడల్‌ను అధ్యయనం చేయాలని సీఎం సంబంధిత శాఖల మంత్రులు, అధికారుల్ని ఆదేశించారు"






సమాచారం రాబట్టాలని కోరుకుంటారు.

ఆ ప్రభుత్వమే రకరకాల ప్రయత్నాలతో దానికి అడ్డుపుల్లలు వేయ దల్చుకుంటే ఇక ఆ చట్టం ఉండి ప్రయోజనమేమిటి? ఆర్టీఐ తీసుకొచ్చిన ఆనాటి ప్రధాని మన్మోహన్ సింగే తర్వాత కాలంలో దాన్ని 'మితిమీరి' వినియోగిస్తున్నారంటూ మండిపడ్డారు. పార్టీలకు అతీతంగా పాలకులందరిదీ ఇదే బాణీ. పాలనలో పారదర్శకత కోసం, ప్రభుత్వాలకు జవాబుదారీతనం పెంచటం కోసం వచ్చిన చట్టం హద్దులు దాటుతున్నదని పాలకులతోపాటు ఉన్నతాధికార గణం కూడా విశ్వసిస్తోంది. ఆర్టీఐని వమ్ము చేయటానికి ప్రయత్నిస్తూనే ఉన్నారు. కనుకనే సమాచారం కోరినవారి ఆనుపానులు క్షణాల్లో అవతలివారికి వెళ్తున్నాయి. సమాచార హక్కు ఉద్యమకారుల ప్రాణాలు గాల్లో దీపాలవుతున్నాయి. ఇప్పటివరకూ వందమందికి పైగా కార్యకర్తలను దుండగులు హత్యచేశారు.

ఈ ఏడాది మొదట్లో ఎలక్టోరల్ బాండ్స్ కేసులో సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు పౌరుల సమాచార హక్కు ప్రాధాన్యతనూ, ప్రజాస్వామ్యంలో అది పోషించే కీలకపాత్రనూ తెలియజెప్పింది. రాజ్యాంగదత్తమైన ప్రాథమిక హక్కుల్లో దాన్నొకటిగా గుర్తించింది. ఏదైనా చట్టం వచ్చినప్పుడు దాన్ని సద్వినియోగం చేసుకునే వారున్నట్టే దుర్వినియోగం చేద్దామనీ, స్వప్రయోజనాలు సాధించు కుందామనీ ప్రయత్నించేవారు ఉంటారు. అంతమాత్రంచేత ఆ చట్టాన్ని నీరుగార్చ కూడదు. కార్గిల్ అమర జవాన్ల కుటుంబాలకు ఉద్దేశించిన ఆదర్శ్ హౌసింగ్ సొసైటీలోకి రాజకీయ నేతలు, ఉన్నతాధికారులు చొరబడి ఫ్లాట్లు కొట్టేసిన వైనం ఆర్టీఐ చట్టం లేకపోయివుంటే బయటి కొచ్చేదే కాదు.

అలాగే మధ్యప్రదేశ్‌లో వ్యాపమ్ కుంభకోణం, పశ్చిమ బెంగాల్‌లో టీచర్ రిక్రూట్ మెంట్ల అక్రమాలు ఎప్పటికీ వెలుగుచూసేవి కాదు. వ్యక్తులుగా ఎవరైనా దుర్వినియోగానికి పాల్పడితే శిక్షించే విధంగా నిబంధనలు తెస్తే తప్పులేదు. కానీ ఆ సాకుతో మొత్తం చట్టాన్నే నీరుగార్చాలని చూడటం, దేశ భద్రత పేరు చెప్పి అందరినీ బెదరగొట్టడం ప్రమాదకరమైన పోకడ. ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యాన్నీ, జవాబుదారీతనాన్నీ దెబ్బతీస్తాయి. నిరంకుశత్వానికి బాటలు పరుస్తాయి.

# ఆర్టీఐని బతకనివ్వరా?!

**విధాన నిర్ణయాలపై అనవసర గోప్యత పాటించటం, నిజాలు రాబట్టే ప్రయత్నాలకు పాతరేయటం ప్రజాస్వామ్యానికి చేటు తెస్తుంది. సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) పుట్టి దాదాపు రెండు దశాబ్దాలు గడిచింది. లోటుపాట్లు సరిదిద్దుకుంటూ మరింత పదునెక్కాల్సిన ఆ చట్టం కాస్తా ప్రభుత్వాల పుణ్యమా అని నానాటికీ నీరుగారుతోంది. తాజాగా ఆ చట్టం తమకు వర్తించదంటూ జవాబిచ్చి మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఆ జాబితాలో చేరింది. షోపూర్ జిల్లా కునోలో ఉన్న వన్యప్రాణి సంరక్షణకేంద్రం, మాందసార్ జిల్లాలో నెలకొల్పబోయే మరో వన్యప్రాణి సంరక్షణ కేంద్రాల గురించి, ముఖ్యంగా చిరుతల సంరక్షణకు తీసుకుంటున్న చర్యల గురించి సమాచారం కావాలంటూ అడిగిన సమాచార హక్కు కార్యకర్త అజయ్ దూబేకు కళ్లు తిరిగి కింద పడేలా ప్రభుత్వ అటవీ విభాగం సమాధానమిచ్చింది.**

అలాంటి సమాచారం వెల్లడిస్తే దేశ భద్రతకూ, సార్వభౌమత్వానికీ ముప్పు ఏర్పడుతుందట. దేశ సమగ్రత, వ్యూహాత్మక, ఆర్థిక ప్రయోజనాలు దెబ్బతింటాయట. వేరే దేశంతో సంబంధాలు కూడా దెబ్బతినవచ్చుట. కాబట్టి చట్టంలోని సెక్షన్ 8(1)(ఏ) ప్రకారం ఇవ్వడం కుదర దట. ఒక చిరుత కూన కాలికి కట్టు కట్టినట్టున్న ఫొటో చూసి మొన్న ఫిబ్రవరిలో పులుల జాతీయ సంరక్షణ ప్రాధికార సంస్థకు దూబే ఫిర్యాదు చేశాడు. ఎట్టకేలకు అటవీశాఖ స్పందించింది. కానీ ఆ సమాచారం వెల్లడిస్తే మిన్ను విరిగి మీదపడుతుందన్న స్థాయిలో సమాధానమిచ్చింది.

ప్రభుత్వాల పనితీరుపై అవధుల్లేని సమాచారం పౌరులకు లభ్యమైనప్పుడే ప్రజాస్వామ్యానికి పునాదిగా భావించే స్వేచ్ఛ, సమానత్వాలు సాధించుకోవటం, వాటిని కాపాడుకోవటం సాధ్యమవు తుందని జగజ్జేత అలెగ్జాండర్‌కు గురువైన గ్రీకు తత్వవేత్త అరిస్టాటిల్ చెబుతాడు. అరిస్టాటిల్ క్రీస్తు పూర్వం రెండో శతాబ్దినాటివాడు. సమాచారం ఇవ్వటానికి ససేమిరా అంటున్న మన ప్రభుత్వాలు మానసికంగా తాము ఏకాలంలో ఉండిపోయామో తెలుసుకోవటం ఉత్తమం. ఇప్పుడే కాదు... 2005లో ఆర్టీఐ చట్టాన్ని తీసుకొచ్చినప్పుడే దేశభద్రత పేరు చెప్పి 22 సంస్థలకు మినహాయింపు ఇచ్చి దాని స్ఫూర్తిని దెబ్బతీశారు. తర్వాత కాలంలో ఆ జాబితా పెరుగుతూ పోయింది. ఆర్టీఐ పరిధి లోకి రాబోమని వాదించే వ్యవస్థలు, విభాగాలు ఎక్కువవుతున్నాయి. రాజకీయ పార్టీలు మొదలు కొని న్యాయవ్యవస్థ వరకూ ఇందులో ఎవరూ తక్కువ తినలేదు. పారదర్శకత తమవల్ల కాదని అందరికందరూ నిర్మొహమాటంగా చెబుతున్నారు. అసలు ఏ సమాచారమైనా కోరితే 30 రోజుల్లో దాన్ని అందజేయాలని ఆర్టీఐ నిబంధనలు నిర్దేశిస్తున్నాయి. అది ఎక్కడా అమలవుతున్న దాఖలా లేదు.

అప్పీల్ కోసం వెళ్తే అక్కడ మరో కథ. చాలా రాష్ట్రాల్లో సమాచార కమిషనర్లు, ఇతర సిబ్బంది తగినంతమంది ఉ ండటం లేదు. కొన్నిచోట్ల ప్రధాన కమిషనర్ల జాడలేదు. అయిదేళ్ల క్రితం కేంద్ర ప్రభుత్వం కేంద్ర రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ల, కమిషనర్ల పదవీకాలం, వారి జీతభత్యాలు, సర్వీసు నిబంధనలు రూపొందించే నిర్ణయాధికారాన్ని తన చేతుల్లోకి తీసుకుంటూ ఆర్టీఐకి సవర ణలు తెచ్చింది. ఈ సవరణలు సహజంగానే సమాచార కమిషన్ వ్యవస్థల స్వయంప్రతిపత్తిని దెబ్బ తీశాయి. పార్లమెంటులో తగిన సంఖ్యాబలం ఉన్నది కనుక చట్ట సవరణలకు సులభంగానే ఆమోదం లభించింది. కానీ సంబంధిత వర్గాలతో మాట్లాడాకే ఆ సవరణలు తీసుకురావాలన్న కనీస సంప్రదాయాన్ని పాలకులు విస్మరించారు. పౌరులు ప్రధానంగా ప్రభుత్వాల నుంచే



అని వెల్లడించారు. "జీవో నంబర్ 40 రద్దు కోసం జలవనరుల శాఖ చేసిన ప్రతిపాదనకు ఆమోదం లభించింది. మే 11, 2023న జారీ చేసిన జీవో 40 ప్రకారం నంద్యాల జిల్లా సున్నిపెంట గ్రామ పంచాయతీకి కేటాయించిన 280.74 ఎకరాల భూమిని రద్దు చేస్తూ.. దాన్ని తిరిగి నీటిపారుదల శాఖకు బదలాయించే ప్రతిపాదనకు క్యాబినెట్ ఆమోదం. ఈ భూమిని అన్ని చట్టాలను పరిగణనలోకి తీసుకొని శ్రీశైలం దేవాలయాన్ని అభివృద్ధి చేసేందుకు రూపొందించిన మాస్టర్ ప్లాన్‌కు వినియోగించుకోవాలని సూచన. రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు తక్కువగా ఉండటంపై చర్చించాం. రాష్ట్ర భవిష్యత్తులో యువత జనాభా తగ్గిపోనుంది. ఎక్సైజ్‌శాఖలో మెరుగైన విధానాలు ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. ఇతర రాష్ట్రాల్లో ఉన్న విధానాలను అధ్యయనం చేయాలని నిర్ణయించాం" అని మంత్రి పార్థసారథి వివరించారు.

# పాఠశాల విద్యలో ఏపి మోడల్ రూపకల్పనకు చర్యలు చేపట్టండి!

పాఠశాల విద్యలో దేశంలోనే అత్యుత్తమ ప్రమాణాలను పాటిస్తూ ఏపి మోడల్ రూపకల్పనకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఉండవల్లి నివాసంలో పాఠశాల విద్య ఉ న్నతాధికారులతో మంత్రి లోకేష్ సమీక్షించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... కేవలం పాఠ్యాంశాల్లో మాత్రమేకాకుండా స్పోర్ట్స్, కల్చరల్ ఈవెంట్స్ లో కూడా విద్యార్థులను ప్రోత్సహించాలని అన్నారు. పాఠశాలల్లో విద్యాప్రమాణాల మెరుగుదలకు తల్లిదండ్రులు, స్కూల్ కమిటీల భాగస్వామ్యంతో మోడల్ పేరెంట్ టీచర్స్ సమావేశాలు నిర్వహించాలని అన్నారు. కెజిబివి స్కూళ్లలో టీచింగ్ పోస్టుల భర్తీని పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని, నూరుశాతం ఎకడమిక్ ప్రతిభ ఆధారంగా టీచర్లను ఎంపికచేయాలని ఆదేశించారు. ప్రతి తరగతికి కనీసం ఒకటీచర్ ఉండేలా టీచర్లను సర్దుబాటుచేయాలని సూచించారు. అతిత్వరలో స్కూల్ ఎక్రిడేషన్ ఫ్రేమ్ వర్క్ సిద్ధం చేయాలని, ఇందులో భాగంగా ప్రభుత్వస్కూళ్లలో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టిసారించాలని కోరారు. ప్రతిస్టూడెంట్ కి ఒక యూనిక్ ఐడి కోడ్ ఇవ్వాలని, దీని ద్వారా విద్యార్థులకు అకడమిక్ ట్రాక్ రికార్డును అధ్యయనం చేసి వారికి నాణ్యమైన విద్య అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సెప్టెంబర్ 5న గురుపూజోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా వందమందికి



పైగా ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించాలని నిర్ణయించారు. ఉపాధ్యాయుల ఎంపిక పూర్తి పారదర్శకంగా ఉండాలని స్పష్టంచేశారు. విద్యార్థులకు పంపిణీచేసే ఆక్స్ ఫర్డ్ డిక్షనరీల్లో గతంలో దొర్లిన తప్పులపై సమీక్షించి సరిచేయాలని సూచించారు. ఎక్స్ పీరియన్స్ లెర్నింగ్ లో భాగంగా పాఠశాలల్లో సైన్స్ ల్యాబ్ ఎక్విప్ మెంట్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అన్నారు. రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న 6 మైనర్ మీడియం విద్యార్థులకు ఇంగ్లీషు మీడియంతోపాటు వారి మాతృభాష పై కూడా పట్టు సాధించేలా పాఠ్యాంశాల రూపకల్పనకు చర్యలు చేపట్టాలని మంత్రి లోకేష్ ఆదేశించారు. ఈ సమావేశంలో పాఠశాల విద్య ముఖ్య కార్యదర్శి కోన శశిధర్, డైరక్టర్ విజయరామరాజు, ఇంటర్మీడియట్ విద్య డైరక్టర్ కృతికా శుక్లా, రాష్ట్ర సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్టు డైరక్టర్ బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# మా స్థానంలో కూర్చోండి..

## ఎంత ఒత్తిడి ఉందో తెలుస్తుంది..! న్యాయవాదిపై 'సుప్రీం' సీజేఐ ఆగ్రహం..!

న్యాయవాదులపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యాయవాదులు ఒక రోజు తమ స్థానంలో కూర్చోవాలని.. అప్పుడు తమపై ఉన్న ఒత్తిడి తెలిసి వస్తుందంటూ ఘాటుగా స్పందించారు. ఓ కేసులో న్యాయవాది విచారణ ఆలస్యమవుతోందని.. ముందుగా విచారణ చేపట్టాలని, తేదీని చెప్పాలని కోరగా.. దాంతో సీజేఐ మండిపడ్డారు. కోర్టుకు ఆదేశాలు జారీ చేయొద్దంటూ హెచ్చరించారు. మంగళవారం సుప్రీంకోర్టులో మహారాష్ట్రలో శివసేన ఎమ్మెల్యేలు, ఎన్‌సీపీ ఎమ్మెల్యేల అనర్హతకు సంబంధించిన పిటిషన్లపై విచారణ జరిగింది. ఎమ్మెల్యే అనర్హత కేసులో శాసన సభ స్పీకర్ రాహుల్ నర్వేకర్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేసేందుకు నిరాకరించిన విషయం తెలిసిందే. స్పీకర్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ శివసేన యూబీటీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

ఈ కేసు విచారణ మంగళవారం సుప్రీంకోర్టుల విచారణకు వచ్చింది. అయితే, త్వరలో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో కేసు విచారణను త్వరగా విచారించాలని కోర్టును కోరారు. ఎన్నికలకు సమీపిస్తున్నందున విచారణ తేదీని నిర్ణయించాలని కోరారు. ప్రతివాదులు డాక్యుమెంట్ల పరిశీలన కోసం కొంత సమయం కావాలని కోరారు. దీంతో కోర్టు గురువారం వరకు సమయం ఇచ్చింది. దీంతో శివసేన యూబీటీ తరఫు న్యాయవాది అంతకన్నా ముందే విచారణ జరపాలని కోరారు. ఈ క్రమంలో అసహనానికి గురైన సీజేఐ సదరు న్యాయవాదిపై మండిపడ్డారు. న్యాయమూర్తులకు ఆదేశాలు ఇవ్వొద్దన్నారు. ప్రతి ఒక్కరూ తమకు ఇష్టం వచ్చిన తేదీ కావాలని డిమాండ్ చేస్తున్నారని.. కోర్టుపై ఎంత ఒత్తిడి ఉందో మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. న్యాయవాదులు ఒకరోజు తమ స్థానాల్లో కూర్చోవాలని.. అప్పుడు తమపై ఉన్న ఒత్తిడి తెలుస్తుందన్నారు.

కోర్టుపై ఒత్తిడి తేవొద్దని.. ప్రతి కేసును విచారిస్తామని స్పష్టం చేశారు. తమపై ఉన్న పని ఒత్తిడిని అర్థం చేసుకోవాలని చెప్పారు. మహారాష్ట్రలో ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలో శివసేన ఎమ్మెల్యేలు పలువురు ఉద్దవ్ ఠాక్రేకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. దీంతో ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని ఉద్ధవ్ ఠాక్రే వర్గం స్పీకర్‌కు ఫిర్యాదు చేసింది. అలాగే శరద్ పవర్ ఎన్సీపీ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు సైతం తిరుగుబాటు చేసి ప్రభుత్వం చేరిన విషయం తెలిసిందే. స్పీకర్‌కు ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేసేందుకు నిరాకరించారు. దాంతో రెండు పార్టీలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ఈ విషయంలో అజిత్ పవార్ గ్రూప్ ఎమ్మెల్యేలకు సుప్రీంకోర్టు నోటీసులు పంపిన విషయం తెలిసిందే. విచారణ సందర్భంగా అజిత్ వర్గం సమాధానం చెప్పేందుకు మూడువారాలు గడువు కోరింది. ఈ మేరకు కోర్టు అనుమతి ఇచ్చింది..





గతంలో కార్మికుల అక్రమ తొలగింపులు, అమలుకు నోచుకోని హామీలు, ఉద్యమాల నిర్బంధం ద్వారా అణచివేత లాంటి తీవ్రమైన తప్పులు చేసినందునే వైసిపి కి కార్మికులు, ప్రజలు పెద్ద శిక్షే వేశారని టిడిపి గుర్తించాలి. గతంలో ఉద్యమించిన కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ముఖ్యంగా అంగన్‌వాడీ, ఆశా, మున్సిపల్ కార్మికులు చేసిన సమ్మెలకు మద్దతు ఇచ్చిన టిడిపి నాయకులు నేడు ఆ చిరుద్యోగులను తొలగించడం ఏం విధానం? 1991 తర్వాత దేశంలో 1995 నుండి రాష్ట్రంలో ప్రైవేటీకరణ విధానాలు వేగంగా అమలయ్యాయి. దీనివల్ల ప్రభుత్వ రంగంలో ఉపాధి అవకాశాలు భారీగా తగ్గిపోయాయి. శాశ్వత పనిలో కాంట్రాక్టు విధానం ఉండరాదని దేశ అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును పాలక పార్టీలు తుంగలో తొక్కాయి. అన్ని శాఖల్లో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ విధానాన్ని పాలక పార్టీలన్నీ అమలు చేశాయి. ప్రజల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని స్కీములు అమలు చేస్తున్నాయి. ఈ స్కీముల ప్రారంభ రోజుల్లో వీటిల్లో పనిచేసే కార్మికులను స్థానిక పెత్తందార్ల సిఫారసులతో ఎంఎల్‌ఏలు, ఎంపీలు నియమించేవారు. క్రమంగా ఈ కార్మికులు సంఘటితమై కొంతమేరకు వేతనాలను, కొన్ని హక్కులను సాధించుకున్నారు. ప్రభుత్వాలు కూడా ఓట్ల కోసమైనా వీరి కోర్కెల్లో కొన్నింటినైనా అంగీకరించాల్సి వచ్చింది. ఈ ఉద్యోగ నియామకాలకు, తొలగింపులకు కొన్ని మార్గదర్శకాలను రూపొందించాల్సి వచ్చింది. ఇస్టానుసారంగా తొలగించడం సాధ్యం కాదు కాబట్టి రాజీనామా చేయమని ఈ చిరుద్యోగులను కొన్ని ప్రాంతాల్లో టిడిపి నాయకులు బెదిరిస్తున్నారు. మరికొన్ని ప్రాంతాల్లో ఈ కార్మికులపై అబద్ధాలు, నిందలను గ్రామ ప్రజల పేరుతో తమ పార్టీ వారితో పై అధికారులకు అర్జీలు పెట్టిస్తున్నారు. ఈ అర్జీల విచారణ పేరుతో తొలగిస్తున్నారు. ఇలా తొలగించడం రాజకీయ ఆధిపత్యాన్ని, పెత్తందారీ మనస్తత్వాన్ని సంతృప్తి పరుస్తుందేమో కానీ, కార్మికుల జీవితాలను అధోగతికి చేరుస్తుందని పాలక పార్టీల నేతలు గుర్తించాలి.

రాష్ట్రంలో జరుగుతున్న ఐఎఎస్, ఐపిఎస్‌ల బదిలీలు, నియమకాలపై గత కొన్ని రోజులుగా పెద్ద చర్చ జరుగుతున్నది. చట్టాలను అమలు చేయాల్సిన ఉన్నతాధికారులను ఫలానా వారు ఫలానా పార్టీ అనేంత స్థాయిలో మాట్లాడుకోవడం, పత్రికల్లో, సోషల్ మీడియాల్లో రాసుకోవడం మన రాష్ట్రంలో దిగజారుతున్న పాలనా పద్ధతులకు నిదర్శనం. చట్టబద్ధంగా వ్యవహరించాల్సిన ఉన్నతాధికారులు సహితం మంచి పోస్టింగ్, ట్రాన్స్‌ఫర్ల కోసం అధికార పార్టీ నాయకుల చుట్టూ తిరుగుతున్నారు. ఇలా లబ్ధి పొందిన వారు రాజకీయ ఒత్తిళ్లకు, పైరవీలకు సులభంగా లొంగిపోతున్నారు. ఈ అపవిత్ర బంధం అధికారుల వెన్నెముకను విరిచేసింది. అధికార పార్టీ నేతల మెప్పు కోసం ఎంతటి చట్టవిరుద్ధమైన పనులనైనా చేయడం, న్యాయం కోసం వచ్చిన బాధితులనే బెదరించడం, ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు చేయాల్సిన న్యాయాన్ని పాలక పార్టీల నాయకుల ఇళ్ల దగ్గర చేసుకొమ్మని సలహాలు ఇచ్చే పరిస్థితికి దిగజార్చారు. చట్టవిరుద్ధంగా వ్యవహరించిన కొందరు ఐఎఎస్ అధికారులు ఇటీవలే జైళ్లకు వెళ్లిన సంఘటనలు కూడా మన రాష్ట్రంలో చూశాము.

సరళీకరణ విధానాలు అమలులోకి వచ్చిన తర్వాత ఈ అపవిత్ర బంధం మరింతగా బలపడింది. ప్రభుత్వ భూములు ప్రకృతి సహజ వనరులు ముఖ్యంగా ఇసుక, మట్టి, కొండలు, గనులు ఇలా ప్రతి దాంట్లో నీకు ఇంత, నాకు అంత (క్విడ్ ప్రో కో) అని రాజకీయ నాయకులు, అధికారులు పంపకాలు వేసుకునే ధోరణి పెరిగింది. ఇలాంటి అధికారులు ఏ పార్టీ అధికారంలో వుంటే ఆ పార్టీ కొమ్ము కాస్తున్నారు. వీరిని అరికట్టాల్సిందే. అయితే ఈ పని పాలక పార్టీలు చేయలేవు. గొంగళిలో అన్నం తింటూ వెంట్రుకలు ఏరడం సాధ్యం కాదు. ఏ రకమైన రాజకీయ ఒత్తిళ్ళకు తలొగ్గకుండా చట్టబద్ధంగా వ్యవహరించి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన అధికారులు మన రాష్ట్రంలో గతంలో అనేమంది ఉన్నారు. ఎంతో ప్రజాదరణ ఉన్న ముఖ్యమంత్రులు, మంత్రులు సహితం ఇలాంటి అధికారుల దగ్గర జాగ్రత్తగా వ్యవహరించిన సంఘటనలు అనేకం వున్నాయి. ఇప్పటికీ అలాంటి అధికారులు కొందరు ఉన్నారు. వారు అలా ధైర్యంగా నిలపడంలో నాటి ప్రజా ఉద్యమాలు, ప్రజా చైతన్యం కీలక పాత్ర పోషించాయి. ఇలాంటి వికృత పోకడలను ఎదుర్కొనేందుకు అలాంటి చైతన్యయుతమైన పోరాటాలను నిర్మించాలి. అధికార పార్టీ మారింది కాబట్టి చిరుద్యోగులను తొలగిస్తామనే వాదన ఎవరు చేసినా ప్రశ్నించాల్సిందే, ప్రతిఘటించాల్సిందే.

పార్టీలకు అధికారం శాశ్వతం కాదు, కానీ ప్రజలకు వివిధ సేవలు అందించాల్సిన ప్రభుత్వ యంత్రాంగం మాత్రం శాశ్వతం. ఏ పార్టీ అధికారంలో వున్నా ఈ యంత్రాంగం ద్వారానే ప్రజాపాలన అందించాలి. రాష్ట్రంలో సుమారు నాలుగు లక్షల మంది కార్మికులు వివిధ ప్రభుత్వ పథకాల అమలులో భాగంగా పనిచేస్తున్నారు. అంగన్వాడీ సెంటర్లలో లక్ష మందికి పైగా, మధ్యాహ్న భోజన ఏజెన్సీల కింద 80 వేల మంది, ఆశా కార్మికులుగా 45 వేల మంది, ఆర్పీలుగా మరో 28 వేల మంది విధులు నిర్వహి స్తున్నారు. వీరిలో అత్యధికమంది మహిళలు, పేదలు. ఈ కార్మికుల ద్వారా అమలవుతున్న పథకాలన్నీ పేదరిక నిర్మూలన, తల్లుల, పిల్లల ఆరోగ్యం, పొదుపు సంఘాల ద్వారా ఆర్థిక నిర్వహణ లాంటి కీలకమైన లక్ష్యాలతో అమలవుతున్నాయి. ఈ పథకాల అమలు కోసం దశాబ్దాలుగా పనిచేస్తున్న కార్మికులకు మాత్రం కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, ప్రమాద బీమా, రిటైర్‌మెంట్ సదుపాయం లాంటివి కూడా అమలు కావడంలేదు. అరకొర వేతనంపై అధారపడి జీవించే ఈ కార్మికులు ప్రభుత్వాలు మారినప్పుడల్లా అభద్రతతో జీవించాల్సి వస్తుంది. అధికార పార్టీ నాయకులు చేసే వేధింపులు పిల్లికి చెలగాటం ఎలుకకు ప్రాణ సంకటంగా మారుతున్నాయి. మున్సిపాలిటీ, పంచాయితీలలో సుమారు 80 వేల మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారు. వీరిలో అత్యధికులు దళితులు. ఈ కార్మికులు చేస్తున్న పని శాశ్వతమైనా, వీరి ఉపాధి మాత్రం కాంట్రాక్టు పద్ధతిలో సాగుతుంది. రిటైర్‌మెంట్ అయినా మున్సిపల్, పంచాయితీ కార్మికుల స్థానంలో శాశ్వత ఉద్యోగులను నియమించని పాలక పార్టీలన్నీ దళిత అభివృద్ధి గురించి నిత్యం మాట్లాడుతుంటాయి. నా దళితులు అన్న మాజీ ముఖ్యమంత్రి, దళిత పెద్దకొడుకునని చెప్పుకున్న ప్రస్తుత ముఖ్యమంత్రి ఈ రంగంలోని కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ కూడా చేయడంలేదు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో ఫీల్డ్ అసిస్టెంట్లు, గోపాల మిత్ర, ప్రకృతి వ్యవసాయ శాఖ, ఆర్టీసి, విద్యుత్ లాంటి అనేక రంగాల్లో వేలాది మంది కార్మికులకు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత లేదు. ఈ కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి ముందుకు రాని పాలక పార్టీలు, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే గతంలో పని చేస్తున్న వారిని తొలగించి తమ అనుచరులను నియమించుకోవడం మన రాష్ట్రంలో గత పది సంవత్సరాల్లో పెద్ద ఎత్తున పెరిగింది. ఇలా తొలగించడం తమ హక్కు లాగా స్థానిక నేతలు భావిస్తున్నారు. చిరుద్యోగులను బెదరించడం, బలవంతాన రాజీనామాలు చేయించడం లాంటి సంఘటనలతో కొందరు కార్మికులు బలవన్మరణాలకు సిద్ధం అవుతున్న పరిస్థితి రావడం కొత్త ప్రభుత్వానికి శుభపరిణామం కాదు. రాష్ట్రంలో రెండు ప్రాంతీయ పార్టీల మధ్య తీవ్రమైన పోటీ కుటుంబాల వరకు రాజకీయ విభజనకు దారితీసింది. తమకు ఓటు వేయని వారంతా తమ శత్రువులే అని గతంలో వైసిపి, ప్రస్తుతం టిడిపి భావించే ధోరణి పెరిగింది. వైసిపి అధికారంలోకి వచ్చిన వెంటనే టిడిపి పాలన కాలంలో నియమితులయ్యారనే సాకుతో అనేక జిల్లాల్లో అసంఘటిత రంగ కార్మికులను తొలగించి తమ అనుచరులను నియమించుకుంది. నేడు అదే విధానాన్ని టిడిపి కొనసాగిస్తుంది. జూన్ 4న ఎన్నికల ఫలితాలు వచ్చిన వెంటనే అనంతపురం, పల్నాడు జిల్లాలో స్థానిక తెలుగుదేశం నాయకులు వందలాది మధ్యాహ్న భోజన ఏజెన్సీ కేంద్రాల్లోకి వెళ్ళి వంట సామాగ్రిని తమ స్వాధీనం చేసుకున్నారు. ఈ ధోరణి క్రమంగా అనేక జిల్లాలకు విస్తరించింది. మరికొన్ని జిల్లాల్లో అంగన్వాడీ కేంద్రాలపై టిడిపి జెండాలు ఎగురవేశారు. అంగన్వాడీలను, ఆశా లాంటి రంగాల్లో పనిచేస్తున్న కార్మికులను తొలగించడానికి సాంకేతికంగా కష్టం కావడంతో అనేక జిల్లాల్లో భయపెట్టి బలవంతపు రాజీనామాలు చేయిస్తున్నారు. తాము అధికారంలోకి వచ్చాము కాబట్టి మీరు ఖాళీ చేయాల్సిందే అంటూ స్థానిక నాయకులు బెదిరిస్తుంటే అటు ఎంఎల్ఏలు, ఇటు అధికారులు తమకు ఈ విషయాలు ఏమీ తెలియనట్లు వుంటున్నారు. తాడిపత్రి మున్సిపాలిటీలో కాంట్రాక్టు కార్మికుల్లో కొందరిని తొలగించడమే కాక, సంఘాలు, హక్కులు అంటే ఇక్కడ కుదరదని సంఘ నాయకులను ఇంటికి పిలిపించుకుని మున్సిపల్ చైర్మెన్ బెదిరించాడు. రాష్ట్రంలో దాదాపు అన్ని జిల్లాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగించారు. కొత్తవారిని నియమించకపోవడంతో కూలీలకు ఉపాధి పనులు తగ్గిపోయాయి. డ్వాక్రా సంఘాల తీర్మానం పేరుతో వేలాది ఆర్పీలను తొలగిస్తున్నారు. గతంలో ఆ పార్టీ చేసింది కాబట్టి ఇప్పుడు మేము చేస్తామని చెప్పడం ఎలా సమర్థనీయం.



# కుప్పం మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేసిన నారా భువనేశ్వరి



ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించిన నారా భువనేశ్వరి, ఎన్టీఆర్ ట్రస్టు సీఈఓ రాజేంద్ర కుమార్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, తదితరులు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన నారా భువనేశ్వరి...

కుప్పం మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే నారా భువనేశ్వరి లక్ష్యంగా పెట్టుకున్నా రవి ఎమ్మెల్సీ కన్సల్ శ్రీకాంత్ స్పష్టం చేశారు.

ఇందులో భాగంగానే స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ప్రారంభించారు.

మహిళలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు భువనమ్మ సిద్ధంగా ఉన్నారు.

మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేందుకు ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా పలు సేవా కార్యక్రమాలను భువనమ్మ చేయబోతున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా ఎవరు కష్టాల్లో ఉన్నా నేనున్నాంటూ ఎన్టీఆర్ ట్రస్టు నుండి భువనమ్మ ఎంతో మందిని ఆదుకున్నారు.రానున్న కాలంలో కుప్పంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు భువనమ్మ అనేక చర్యలు తీసుకోబోతున్నారు.

నారా భువనేశ్వరి మాట్లాడుతూ... మహిళలు అన్ని రంగాల్లో, ముఖ్యంగా రాజకీయాలను శాసించే స్థాయికి ఎదుగారని చెప్పారు. దీనికి కారణం నందమూరి తారకరామారావుగారు.సమాజంలో సగం ఉన్న మహిళలకు అవకాశాలు ఎందుకు ఇవ్వకూడదు, వారిని ఎందుకు ముందుకు తీసుకెళ్లకూడదు అని ఎన్టీఆర్ ఆలోచించి ఆస్తిలో సగం హక్కును కల్పించారు. తిరుపతిలో మహిళలకు ప్రత్యేక యూనివర్శిటీ ఏర్పాటు చేశారు. రాజకీయాల్లో మహిళలకు అవకాశాలు కల్పించారు.

మహిళలు తమ కాళ్లపై తాము నిలబడాలని, అభివృద్ధి చెందాలని, సమాజంలో గౌరవంగా జీవించాలని చంద్రబాబు ఆలోచించి మహిళలకు అనేక పథకాలను తెచ్చారు. వ నా ఇంట్లో నా తండ్రి మాత్రమే కాదు చంద్రబాబు కూడా మహిళల గురించి ఆలోచించి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు.

ఎన్టీఆర్ 9శాతం మహిళలకు రిజర్వేషన్ ఇస్తే, దాన్ని చంద్రబాబు 33శాతానికి పెంచారు.మహిళలకు 33శాతం ఉద్యోగాల్లో రిజర్వేషన్ కు పెంచారు.

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు డ్వాక్రా సంఘాలు ప్రారంభించారు.దీపం పథకం ద్వారా మహిళలు కట్టెల పొయ్యిలపై వంట చేయకుండా గ్యాస్ పొయ్యిలు ఉచితంగా అందించారు.

ఈ ప్రభుత్వంలో మహిళలకు సంవత్సరానికి 3 ఉచిత సిలిండర్లు ఉచితంగా ఇవ్వబోతున్నారు.

దళిత మహిళ ప్రతిభా భారతిని దేశ చరిత్రలో మొదటిసారిగా అసెంబ్లీ స్పీకర్ గా చేశారు.

పేదల కోసం లక్షలాది ఇళ్లను కట్టించి, వాటని మహిళల పేరుమీద ఇచ్చారు.

చేతి పనులు చేసే మహిళల గురించి ఆలోచించి

వారికి అవసరమైన పథకాలను తెచ్చారు.

ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం. 20ఏళ్లుగా ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు విద్య, బ్లడ్ బ్యాంకుల, హెల్త్ క్యాంపులను ముందుకు తీసుకెళు తున్నాం.

విశాఖ, హైదరాబాద్, తిరుపతిలో బ్లడ్ బ్యాంకులు నడుపుతున్నాం. 24గంటలు ఈ బ్లడ్ బ్యాంకులు తెరిచే ఉంటాయి...రాజమండ్రిలో ఈనెలలోనే బ్లడ్ బ్యాంకు ఏర్పాటుకు పూర్తి స్థాయి చర్యలు తీసుకుంటున్నాం.

గండిపేటలో ఎన్టీఆర్ స్కూల్, జూనియర్ కాలేజీ, మహిళల డిగ్రీ కాలేజీ నడుపుతున్నాం. దీని ద్వారా వచ్చిన ఆదాయంతో చల్లపల్లిలో పేద పిల్లలకు ఉచిత విద్య అందిస్తున్నాం.

చల్లపల్లి స్కూలులో 6,500మంది విద్యార్థులు చదువుకుని బయటకు వెళ్లారు.

మహిళలకు సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకే స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నాం.

హెరిటేజ్ సంస్థ బాధ్యతలను చంద్రబాబు నాకు అప్పజెప్పే సమయానికి నాకు ఏమీ తెలియదు. కానీ అధైర్యపడకుండా పని నేర్చుకుని నేను ముందుకు వెళు తున్నాను.

మహిళలు తలచుకుంటే ఏదైనా సాధిస్తారు..ఈ నమ్మకాన్ని మహిళలు ఎప్పుడూ కోల్పోకూడదు.

స్కిల్ డెవలప్మెంట్ ద్వారా ఇతర కార్యక్రమాలు గురించి ఆలోచిస్తున్నాము. కుప్పంలో వినూత్నంగా మహిళలకు ఇంకేమి చేయగలుగుతామో ఆలోచించి మరిన్ని కార్యక్రమాలు చేస్తాం. నిరుద్యోగ యువతకు ఏం చేస్తే వారికి ఉద్యోగం, ఉపాధి అవకాశాలు దొరుకుతాయో ఆలోచించి ముందుకు వెళతాం.

ఎన్టీఆర్ ట్రస్టుకు అనేక మంది దాతలు ఉన్నారు...వారందరికీ నా ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు.

ఎన్టీఆర్ ట్రస్టును ముందుకు తీసుకెళుతున్న ట్రస్టు టీమ్ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు.

ఏ కష్టం ఉందని కబురుపెట్టినా ఎన్టీఆర్ ట్రస్టు వలంటీర్లు ఎక్కడికైనా వచ్చేస్తున్నారు...వారికి నా కృతజ్ఞతలు..

మీడియా మిత్రులకు నా ప్రత్యేక ధన్యవాదాలు...ట్రస్టు చేసే కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి బలంగా తీసుకెళుతున్నారు.

కుప్పం ప్రజలందరికీ నా నమస్కారాలు...

రాజేంద్ర కుమార్, ఎన్టీఆర్ ట్రస్ట సీఈఓ: మాట్లాడుతూ.. స్త్రీ శక్తి, మహిళ సాధికారత కార్యక్రమానికి విచ్చేసిన మహిళలకు నా నమస్కారాలు..

ఎన్నికలకు ముందు భువనమ్మ కుప్పం మహిళలకు మహిళా సాధికారతపై శ్రద్ధ పెడతానని హామీ ఇచ్చారు.

ఈ మేరకు నన్ను ముందుగానే ఇక్కడికి పంపి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోమన్నారు.

1997లో ఎన్టీఆర్ ట్రస్టును చంద్రబాబు స్థాపించారు..

విద్య, ఆరోగ్యం, సాధికారత, విపత్తు నిర్వహణ సాయం, కోవిడ్ కష్ట సమయంలో పలు సేవా కార్యక్రమాలు నిర్విరామంగా కొనసాగిస్తున్నాం.

రెండు తెలుగు రాష్ట్రాల్లో భువనమ్మ ఆధ్వర్యంలో 13,124 వైద్య శిబిరాలు ద్వారా2,51,672 మంది పేదలకు వైద్యం అందించాం.

ఏజెన్సీ ఏరియాల్లో గిరిజనుల సంక్షేమం కోసం ట్రస్టు ద్వారా సంజీవని ఆరోగ్య కేంద్రాలతో పాటు ఆరోగ్య రథాలను ఏర్పాటు చేస్తున్నాం. ఇందులో భాగంగానే చిత్తూరుజిల్లా కుప్పం, గుంటూరుజిల్లా మంగళగిరి, సత్యసాయిజిల్లా హిందూపురంలో ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య రథాలు ప్రారంభించాం.

సంజీవని క్లినిక్ ద్వారా నేటికి 1,00,499 కుటుంబాలు లబ్ధి పొందాయి. అదేవిధంగా ఆరోగ్య రథం ద్వారా 49,615 కుటుంబాలు లబ్ధి పొందాయి.

ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా హైదరాబాద్, తిరుపతి, విశాఖలో రక్తనిధి కేంద్రాలు నిర్వహిస్తున్నాం. వీటి ద్వారా నేటికి 8,11,000మంది ప్రాణాలను కాపాడగలిగాం.

త్వరలోనే రాజమండ్రిలో కూడా రక్తనిధి కేంద్రాన్ని ప్రారంభించబోతున్నాం.

తలాసేమియా అనే వ్యాధితో కొంత మంది పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు. వీరికి ప్రతి నెల రక్తం మార్చాలి. 180మంది తలాసేమియా వ్యాధితో ఇబ్బందులు పడే వారికి ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా రక్తాన్ని అందిస్తున్నాం. ఉచితంగా వారికి



# చిరుద్యోగులపై బ్రహ్మాస్త్రమా!

**రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడింది. కొత్తగా వచ్చిన ఏ ప్రభుత్వమైనా కొత్త ఒక వింత, పాత ఒక రోత అన్నట్లుగా ప్రచారం చేసుకుంటున్నాయి. తెలుగుదేశం నాయకత్వంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం కూడా ఇదే పద్ధతిని శ్వేతపత్రాల రూపంలో చెప్పుకుంటున్నది. అంతవరకే అయితే అభ్యంతరం లేదు. అలా కాకుండా గత ప్రభుత్వంలో నియమితులయ్యారన్న సాకుతో ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు, డ్వాక్రా సంఘాల లీడర్లు, మధ్యాహ్న భోజన ఏజెన్సీలు, అంగన్‌వాడీ కార్మికులు, ఆశా కార్యకర్తలు, మంచినీటి పథకం కార్మికులు, మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులు..ఇలా అనేక రంగాల చిరుద్యోగులను తొలగించడం తీవ్ర అభ్యంతరకరం. రోజువారీ వేతనం మీద ఆధారపడి అస్తు బిస్తుగా బతుకుతున్న చిరుద్యోగులు ఈ మాత్రం ఉపాధి కూడా పోతే జీవించడమే కష్టమవుతుంది. ఇలాంటి చర్యలను ప్రజలు హర్షించరు. గతంలో ఆ పార్టీ చేసింది కదా అని సమర్థించుకోవడం విజ్ఞత కాదు. ఆ పార్టీ వదిలిన చెప్పుల్లో కాళ్ళు పెట్టి కొత్త గమ్యానికి చేరలేరని కొత్త పాలకులు గుర్తించాలి.**



# పులికాట్ సరస్సు ముఖ ద్వారం పూడిక తీత ద్వారా మత్స్యకార కుటుంబాలకు ఉపాధి, పర్యాటక రంగ అభివృద్ధి: జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

పులికాట్ సరస్సు ముఖ ద్వారం వద్ద పూడిక తీత ద్వారా మత్స్యకార కుటుంబాలకు ఉపాధి, పర్యాటక రంగ అభివృద్ధి జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. స్థానిక కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించి మాట్లాడుతూ పులికాట్ సరస్సు ముఖ ద్వారం పూడిరాయ దరువు వద్ద పూడికతీత ద్వారా పులికాట్ మత్స్యకార కుటుంబాలకు ఉపాధి, పర్యాటక అవకాశాలు మెరుగు పడతాయని, పరిసర ప్రాంతాల్లోని గ్రామాల ప్రజల రహదారి, మౌలిక సదుపాయాల కల్పన సమస్యలపై జెసి శుభం బన్సల్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించి తగు చర్యల కొరకు సూచనలు చేశారు. పులికాట్ సరస్సు ముఖ ద్వారం వద్ద పూడిక తీత ద్వారా సముద్రం నుండి నీరు సరస్సులోనికి రావడానికి మార్గం సుగమం అవుతుందని, తద్వారా మత్స్యకారులకు చేపల వేట ద్వారా ఉపాధి దొరుకుతుందని, సరస్సులో ఎప్పుడూ నీరు ఉండడం వలన ఎకో సెన్సిటివ్ జోన్ లో ఉన్న పులికాట్ %డ% నేలపట్టు పక్షుల అభయారణ్యం మెరుగుదల ద్వారా పలు రకాల పక్షులు వస్తాయని, సందర్శకులను ఎంతగానో అలరించేలా పర్యాటకంగా అభివృద్ధి చెందుతుందని, సమగ్ర అభివృద్ధి ద్వారా మేలు కలుగుతుందని అన్నారు. మత్స్య, అటవీ శాఖ అధికారులు వివరిస్తూ పులికాట్ సరస్సు ముఖద్వారం పూడికతీత కు సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం సమానంగా నిధులు సమకూర్చే విధంగా రూ. 97.09 కోట్లకు సాగర మాల పథకం కింద అనుమతులు వచ్చాయని, నిధులు విడుదల కావాల్సి ఉందని తెలిపారు. పులికాట్ సరస్సుకు మూడు ముఖ ద్వారాల్లో ఒకటి పూడి రాయదరువు, రెండవది కొండూరు పాలెం మన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో, మూడవ ముఖ ద్వారం



పెజావర్ గాడ్ తమిళనాడు రాష్ట్రంలో ఉందని తెలిపారు. ఆం.ప్ర లోని సదరు రెండు ప్రాంతాల్లో ఇసుక మేటలు పేరుకుపోయి సముద్రపు నీరు పులికాట్ సరస్సు లోకి రాకుండా అడ్డుగా ఏర్పడ్డాయని , పులికాట్ సరస్సు ఉత్తరం నుండి దక్షిణానికి ఏటవాలుగా ఉండడం వలన జూన్ నుండి ఫిబ్రవరి వరకు మాత్రమే మనకు పులికాట్ లో నీరు ఉంటుందని, అదే తమిళనాడు వైపు సంవత్సరం పొడుగునా పులికాట్ నందు నీరు ఉంటుందని, మార్చి నుండి జూన్ కాలంలో మన ఏపీ మత్స్యకారులను అటు వైపు అనుమతించడం లేదని సమస్య ఎప్పుడూ ఉంటోందని తెలిపారు. పులికాట్ సరస్సు 461 కిమీ లలో విస్తరించి ఉందని, ఏపీ లో 400 కిమీ విస్తరించి ఉందని, పూడిక తీత ద్వారా సముద్రం నీరు పులికాట్ లో చేరి చేపల వేట ద్వారా మత్స్యకారులకు జీవనోపాధి దొరుకుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్, సూల్లూరు పేట ఆర్డీఓ చంద్రముని, వైల్డ్ లైఫ్ డిఎఫ్ఓ శామ్యూల్, జిల్లా మత్స్య శాఖ అధికారి ఎ.నాగరాజు, జిల్లా పర్యాటక శాఖ అధికారి రూపేంద్రనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





వైద్య సేవలు అందిస్తున్నాం.

పేద పిల్లలు, అనాధలకు నాణ్యమైన విద్యను ఉచితంగా అందించాలని చల్లపల్లి, హైదరాబాద్ లో స్కూళ్లు నడుపుతున్నాం.

కృష్ణాజిల్లా,చల్లపల్లి మండలం, పాగోలులో 400మంది అనాధ పిల్లలు చదువుతున్నారు. వీరికి ఉచిత విద్య అందిస్తున్నాం. ఈ స్కూల్లో చదువుకున్న గా విద్యార్థులకు స్టేట్ 3వ ర్యాంకు వచ్చింది.

చల్లపల్లి స్కూల్ లో 19308 మందికి ఇప్పటి వరకు ఉచిత విద్య అందించాం, ఇతర కళాశాలలో 1672మందికి ఉచిత విద్యను అందించాం.

4,255 మంది పేద ప్రతిభ కలిగిన విద్యార్థులకు స్కాలర్ షిప్ లు ద్వారా రూ.3.44కోట్లు అందించాం.

2016 నుండి ఇప్పటి వరకు 275మంది బాలికలకు రూ.2,16,60,000 స్కాలర్ షిప్ ల రూపంలో అందించాం.

7,345 మంది యువతి, యువకులకు ఉచిత నైపుణ్య శిక్షణ ఇచ్చి 2,500పైగా ఉద్యోగాలు కల్పించాం.

నిరుద్యోగులకు స్వయం ఉపాధి కోసం రూ.4కోట్లు ఆర్థిక సహాయం అందించాం.

మహిళ స్వయం ఉపాధి ద్వారా మహిళలు స్వయంగా ఎదిగేందుకు భువనమ్మ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే కుప్పంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు కుప్పంలో 65మంది ఉచితంగా శిక్షణ తీసుకున్నారు.

ఎన్టీఆర్ ట్రస్టులో శిక్షణ తీసుకున్న మహిళలను ఓ కోపరేటివ్ సొసైటీ లా ఏర్పాటు చేసి, కంపెనీలతో మాట్లాడి, వర్కు ఆర్డర్లు తెచ్చి, జీవన విధానాలు పెంచాలని చూస్తున్నారు.

కుప్పంలో నీటి సదుపాయం కోసం ఎన్టీఆర్ సుజల నీటి ప్లాంటులు ఏర్పాటు చేశాం...మరిన్ని రానున్న కాలంలో ఏర్పాటు చేస్తాం. రెండు తెలుగు రాష్ట్రాల్లో 3 క్లస్టర్ పాయింట్లు, 41 స్వతంత్ర ప్లాంట్లను నెలకొల్పాం.

ఎన్టీఆర్ సుజల ప్లాంట్ల ద్వారా 5లక్షల మందికి సురక్షిత మంచినీరు అందుతోంది.

ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా ఏపీ, తెలంగాణలో ఇప్పటి వరకు 20లక్షల మందిని ఆదుకున్నాం.

2013లో ఉత్తరాఖండ్ వరదల సమయంలో 510మందికి, పైలాన్ తుఫాను వచ్చినప్పుడు ఏపీలో 17వేల మందికి సాయం అందించడంతో పాటు పునరావాసం కల్పించింది ఎన్టీఆర్ ట్రస్టు.

2014లో హుద్ హుద్ తుఫాను సమయంలో 50వేల మందికి పైగా బాధితులకు మందులు, మజ్జిగ, పాలు, తాగునీరు అందించాం.

2016 సెప్టెంబర్ లో హైదరాబాద్ లో వరదలు వస్తే 10 బస్తీల్లోని 5వేల మందికి సాయం అందించాం.

మహబూబ్ నగర్, కర్నూలులో వరదలు సంభవించినప్పుడు 54 వైద్య బృందాలను పంపించి వైద్య శిబిరాలను నిర్వహించి, రూ. 15కోట్ల విలువైన బియ్యం, మందులు, వస్త్రాలు, స్కూలు బ్యాగులు, దుప్పట్లను వరద బాధితులకు అందించాం.

కేరళ వరద బాధితుల పిల్లలకు రూ. 20లక్షల విలువైన నోట్ పుస్తకాలు, మందులు అందించాం.

వరదల కారణంగా మరణించిన వారి కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి లక్ష రూపాయలు చొప్పున 48 కుటుంబాలకు రూ. 48లక్షలు అందించాం.

కోవిడ్, ఇతర విపత్తుల సమయంలో కష్టాల్లో ఉన్న 20వేల కుటుంబాలకు ఆహారం, కూరగాయలు, మందుబిళ్లలు, ఆక్సిజన్ ప్లాంట్లు వగైరా ఇచ్చాం.

కుప్పంలో కరోనా సమయంలో రాష్ట్రంలో కుప్పం, టెక్కలిలో రూ. 1.50కోట్లు వ్యయంతో ఆక్సిజన్ ప్లాంట్ ఏర్పాటు చేసిన ఘనత ఒక్క చంద్రబాబుకే దక్కింది...రాష్ట్రంలో ఎక్కడా ఇలా చేయలేదు.

రూ. 2లక్షల మాస్కులను రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేశాం.

టెలీ కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలో కరోనా పరిస్థితులపై ఎప్పటికప్పుడు ఆరా తీసేవారు. రాష్ట్ర ప్రజలకు టెలీ కాన్ఫరెన్స్ పెట్టి, కరోనా పేషెంట్లతో డాక్టర్లు మాట్లాడి, మంచి వైద్య సేవలు అందించేలా అనేక చర్యలు తీసుకున్నారు. ఇంటి వద్దకే పేషెంట్లకు మందులు సరఫరా చేశాం.

న్యూట్రిఫుల్ అనే కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించాం..దీన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రయత్నం చేస్తున్నాం.

న్యూట్రిఫుల్ యాప్ ద్వారా కుప్పంలో కూడా ఆరోగ్యపరమైన సలహాలు, సూచనలు పొందుతున్నారు.

రానున్న కాలంలో ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా నారా భువనేశ్వరి గారు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు.

### లబ్ధిదారుల స్పందన.....

నందిని, కుట్టు మిషన్ లబ్ధిదారులు:-మా లాంటి వారికి ఇలాంటి శిక్షణ ఇచ్చి, మా కాళ్లపై మేము నిలబడేలా చేసిన భువనమ్మకు ధన్యవాదాలు. ఇది మా కుటుంబానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

భువనమ్మ:- అత్యవసర పరిస్థితుల్లో కుట్టు మిషన్ ను కొంత మంది అమ్ముకుంటున్నారు అని నా దృష్టికి వచ్చింది. దయచేసి ఇకపై ఎవరూ ఇలా అమ్ముకోవద్దు.

ఆదెమ్మ, గుడిపల్లి మండలం:- నేను కూరగాయలు అమ్ముకుంటూ జీవిస్తున్నాను. రోడ్డు ప్రక్కన పరదాలు పరిచి కూరగాయలు అమ్ముకునేదాన్ని. నాకు తోపుడు బండి ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది. ఈ బండిపై పండ్లు, కూరగాయలు, పూలు అమ్ముకుంటాను.

పద్మలత, కుప్పం, టిఫిన్ బండి లబ్ధిదారురాలు:- ప్రస్తుతం చిన్న పాకలో టిఫిన్ సెంటర్ నడుపుకుంటున్నాను. కానీ ఈ బండి ఇవ్వడం ద్వారా వ్యాపారం మంచిగా సాగే ప్రదేశంలో టిఫిన్ సెంటర్ నడుపుకుంటాను. మా కుటుంబానికి ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

### కుట్టు మిషన్లు అందుకున్నవారు:

శారద, మౌనిక, హైమావతి, కీర్తన, వెన్నెల, తనూజ, గౌరీదేవి, కావ్య, సత్య, కనకదుర్గ, రాజేశ్వరి, ఎం.శ్రావణి, ఎస్.పుష్ప, కె.వాణి, ఎస్.శిరీష, ఎం.పద్మావతి, టి.పార్వతి, పి.గాయత్రి, ఎస్.రాజేశ్వరి, ఎస్.కోమల, వి.జి.లక్ష్మి, ఎస్.నందిని, ఎం.సరస్వతి, శ్రీనివాసుల రాధాభాయ్, ఎస్.వి.మధు, రమ్య, బి.కె.నవత, వర్షిత.

### కూరగాయల బండ్లు అందుకున్నవారు:

సర్దార్, చంద్రమ్మ, జె.ఆర్.మురళి, జమీన్, ధనలక్ష్మి, విజయన్, లక్ష్మమ్మ, రాజేశ్వరి, నారాయణ, పి.కృష్ణమూర్తి, దేవి, డి.పావని, తదితరులు.

టిఫిన్ బండ్లు అందుకున్నవారు: శంషాద్, మోహనమ్మ, శ్యామకుమారి, కిరణ్, గణేష్, శ్రీనివాసులు, సప్తాష్, తదితరులు.

31 కుట్టు మిషన్లు, 11 టిఫిన్ బండ్లు, 15 తోపుడు బండ్లను లబ్ధిదారులకు నారా భువనేశ్వరి అందించారు....



రూపాయల పెన్షన్ పంపిణీ : రాష్ట్రంలోని 65 లక్షల మందికి ప్రతీ నెల 2712 కోట్ల రూపాయలను ఎన్టీఆర్ భరోసా పెన్షన్లుగా పంపిణీ చేస్తున్నారమన్నారు. గత ప్రభుత్వానికి పేదలకు పెన్షన్ ను 2 వేల నుండి 3 వేల రూపాయలకు పెంచడానికి 5 సంవత్సరాల సమయం పడితే తమ ప్రభుత్వం 10 రోజుల్లోనే 3 వేల నుండి 4 వేల రూపాయలకు పెంచమని, 3 నెలల బకాయిలను కూడా అందించామన్నారు. ఎన్నికలకు ముందు రాష్ట్రంలో వాలంటీర్లు మొత్తం ప్రపంచంగా చిత్రీకరించి పెన్షనర్లకు పెన్షన్ అందించకుండా ఎన్నో ఇబ్బందులు పెట్టారన్నారు. చిత్తశుద్ధితో పనిచేస్తే ఏదైనా చేయగలమని రాష్ట్రంలోని ఉద్యోగులు నిరూపించారని, పెన్షనర్లకు ఒక్కరోజులోనే 98 శాతం వరకు పెన్షన్లు అందించారని మంత్రి చెప్పారు. రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు 4 వేల



రూపాయలకు పెంచమని, 16, 700 పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించామని, యువతకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణా కేంద్రాల ఏర్పాటు చేస్తున్నామని, అన్నా కేంటీన్లను ఆగష్టు, 15వ తేదీన ప్రారంభిస్తున్నామన్నారు.

మంత్రి వెంట జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి, ఆర్డీఓ వై. భవానీశంకరి, డివిజినల్ పంచాయతీ అధికారి సుందరి, వివిధ శాఖల అధికారులు, ప్రభుతులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే.. ప్రభుత్వ లక్ష్యం

## 3వ వార్డులో పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పెంచిన పింఛను మొత్తాన్ని అందిస్తున్నామని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. గురువారం ఉదయం పరిధిలోని 3వ వార్డు దొడ్డిపల్లిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల సొమ్మును ఎమ్మెల్యే స్వయంగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి అందించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పింఛన్ సొమ్ములను పెంచి అందించడంపై లబ్ధిదారులు ఎంతో ఆనందంగా ఉన్నారని, ఇదే స్ఫూర్తితో ప్రభుత్వం ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, కమిషనర్ డా. జె అరుణ, కో ఆప్షన్ సభ్యులు నళిని, ఇతర నాయకులు పాల్గొన్నారు. నగరపాలక సంస్థ పరిధిలో ఉదయం 10 గంటలకు 93 శాతం, మధ్యాహ్నం ఒంటి గంటకు 97.5 శాతం పింఛన్లను పంపిణీ చేసినట్లు కమిషనర్ డా. జె అరుణ చెప్పారు.





# అడ్డగోలు జి.ఓ లతో సాక్షి మీడియాకి రూ.403 కోట్ల లబ్ది



**గత ప్రభుత్వం వెయ్యి రూపాయలు పెన్షన్ పెంపునకు 5 సంవత్సరాలు పడితే, తాము 10 రోజుల్లో పెంచాం-మంత్రి కొలుసు పార్ధసారథి**


అడ్డగోలు జిఓ లతో సాక్షి మీడియా కి గత ప్రభుత్వం 403 కోట్ల రూపాయలు ప్రకటనల పేరుతో లబ్ది చేకూర్చారని, ఇటువంటి ఆర్ధిక అవకతవకల కారణంగా రాష్ట్రం ఎంతో నష్టపోయిందని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు గృహ నిర్మాణం శాఖామంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. నూజివీడు మండలం అన్నవరం గ్రామంలో గురువారం ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి పార్థసారథి మాట్లాడుతూ గత ప్రభుత్వం అడ్డగోలు జి.ఓ ని తీసుకువచ్చి సాక్షి మీడియా కి 403 కోట్ల రూపాయలు, మిగిలిన అన్ని పత్రికలకు కలిపి 488 కోట్ల రూపాయలు ప్రకటనల రూపంలో ఇచ్చారన్నారు. గత ప్రభుత్వం చేసిన బాధ్యతారాహిత్య పాలన కారణంగా రాష్ట్రం అభివృద్ధిలో మరో 15 సంవత్సరాలు వెనుకపడిపోయిందన్నారు. ఇటువంటి పరిస్థితిలో రాష్ట్రాభివృద్ధి గాడిలో పెట్టేందుకు సమర్థుడైన నాయకుడిగా చంద్రబాబునాయుడు ని ప్రజలు గుర్తించి తమ పార్టీకి చారిత్రాత్మక విజయాన్ని అందించారన్నారు. ప్రజలు తమపై పెట్టిన నమ్మకాన్ని బాధ్యతగా భావించి ప్రజా క్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ప్రజలు తమ భుజస్కందాలపై ఉంచిన బాధ్యతతో ప్రజల ఆశలు, ఆకాంక్షలు నిజం చేయడానికి అహర్నిశలు కృషి చేస్తామని మంత్రి చెప్పారు. గత ప్రభుత్వం 11 లక్షల కోట్ల రూపాయల అప్పులతో రాష్ట్రాన్ని నాశనం చేసిందని, 2. 70 లక్షల కోట్లు సంక్షేమానికి ఖర్చుచేశామని చెప్పినప్పటికీ, మిగిలిన 8 లక్షల కోట్ల రూపాయలు ఏమయ్యాయో తెలియదన్నారు. రాష్ట్రంలో గత 5 సంవత్సరాలలో జరిగిన ఆర్థిక అరాచకానికి సంబంధించి సాక్ష్యాలతో సహా ముఖ్యమంత్రి శ్వేతపత్రాలు విడుదల చేశారన్నారు. వాటిల్లో ఏమైనా అబద్దాలు ఉంటె రుజువులతో వచ్చి నిరూపించుకోకుండా మాజీ ముఖ్యమంత్రి జగన్ అర్థం లేని విమర్శలు చేస్తున్నారని, ఐనప్పటికి రాష్ట్రాభివృద్ధికి సహకరించమని ప్రతిపక్షాన్ని కోరామని, ప్రభుత్వంపై బురద చల్లడమే పనిగా ప్రతిపక్షం పెట్టుకుందన్నారు.


65 లక్షల మందికి ప్రతీ నెలా 2712 కోట్ల



# భక్తులకు అందుతున్న సౌకర్యాలను భక్తులను అడిగి తెలుసుకున్న టీటీడీ ఈవో

- వైకుంఠం క్యూ కాంప్లెక్స్ తనిఖీ
- శ్రీవాణి భక్తులకు శాశ్వత టికెట్ల జారీ కేంద్రం ఏర్పాటుకు స్థల పరిశీలన





వైకుంఠం క్యూ కాంప్లెక్స్-2 లో టీటీడీ భక్తులకు అందిస్తున్న సౌకర్యాలను ఈవో శ్రీ జె. శ్యామలరావు శుక్రవారం అధికారులతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా ఈవో భక్తులకు అందుతున్న అన్నప్రసాదాలు, తాగునీరు, శ్రీవారి సేవకులతో పాలు పంపిణీ తదితర విషయాలను భక్తులను అడిగి తెలుసుకున్నారు. టీటీడీ అందిస్తున్న సౌకర్యాలపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు.

భక్తులను దర్శనానికి అనుమతించేటప్పుడు గేట్లు తెరవడం, కంపార్ట్మెంట్లలో పారిశుద్ధ్య చర్యలు, పెద్ద స్క్రీన్ లలో ప్రసారం అవుతున్న ఎస్వీబీసీ కార్యక్రమాలు, వివిధ భాషలలో భక్తులకు అందిస్తున్న సమాచారం తదితర అంశాలను పరిశీలించి పలు సూచనలు చేశారు.

అంతకుముందు తిరుమల గోకులం విశ్రాంతి భవనంలో శ్రీవాణి ట్రస్ట్ ద్వారా భక్తులకు కేటాయిస్తున్న టికెట్ల జారీని టీటీడీ ఈవో పరిశీలించారు. శ్రీవాణి ట్రస్ట్ భక్తులకు మరింత సౌకర్యవంతంగా టికెట్లు జారీ చేయాలన్నారు. ఇందుకోసం గోకులం వెనుక వైపు ఉన్న ఖాళీ స్థలాన్ని పరిశీలించారు. అనంతరం దాతల విభాగం ప్రక్కన ఉన్న ఆదిశేషు విశ్రాంతి గృహంలో తాత్కాలికంగా శ్రీవాణి ట్రస్ట్ దర్శన టికెట్ల జారీ కౌంటర్ ను ఏర్పాటు చేయాలన్నారు. ఇందులో భక్తులు వేచి ఉండేందుకు అవసరమైన ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

అనంతరం ప్రస్తుతం ఉన్న డిఎఫ్ఓ కార్యాలయంలో పూర్తిస్థాయిలో శ్రీవాణి టికెట్ల జారీ కౌంటర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఇందులో టికెట్లు జారీ చేయు కౌంటర్లు, 200 మంది భక్తులు వేచి ఉండేందుకు వీలుగా సీటింగ్, పార్కింగ్, మరుగుదొడ్లు తదితర ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

తరువాత ఈవో శ్రీవారి ఆలయ పరిసర ప్రాంతాలను, తిరుమలనంబి ఆలయం, బయోమెట్రిక్ ను పరిశీలించారు.

ఈవో వెంట జేఈవో శ్రీ వీరబ్రహ్మం, సిఈ శ్రీ నాగేశ్వరరావు, ఎస్ ఇ -2 శ్రీ జగదీశ్వర్ రెడ్డి, డెప్యూటీ ఈవో శ్రీ లోకనాథం, ఎలక్ట్రికల్ డిఈ శ్రీరవిశంకర్ రెడ్డి, విజిఓ శ్రీ నందకిషోర్, ఇతర అధికారులు ఉన్నారు.

# వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తు సరఫరా

- ✦ వినియోగదారుల సేవల్లో అలసత్వం వద్దు
- ✦ విద్యుత్తు బకాయిల వసూళ్ళపై దృష్టి
- ✦ వినియోగదారుల కోసం వాట్సాప్ నంబరు: 91333 31912
- ✦ వీడియో కాన్ఫరెన్స్ లో సిఎండి కె. సంతోష రావు




విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్తును సరఫరా చేయాలని ఎపిఎస్పిడిసిఎల్ చైర్మన్ %డ% మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు అధికారులకు సూచించారు. తిరుపతిలోని ఎపిఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయం నుంచి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంస్థ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎండి సంతోష రావు మాట్లాడుతూ వినియోగదారులకు మెరుగైన సేవలను అందించాలనే లక్ష్యంతో అధికారులు/సిబ్బంది విధులు నిర్వహించాలన్నారు. విద్యుత్తు అంతరాయాలు (ఫీడర్ ట్రిప్పింగ్స్, బ్రేక్ డౌన్స్)పై నిరంతరం సమీక్షిస్తూ, వాటిని పూర్తిస్థాయిలో నిరోధించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. వినియోగదారులకు సేవలందించడంలో అలసత్వం వహించే అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వినియోగదారులుకు మెరుగైన, సత్వర సేవలందించేందుకు వీలుగా వాట్సాప్, చాట్ బోట్ సేవలను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. తద్వారా వినియోగదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అవకాశం వుంటుందని తెలియజేశారు. క్షేత్రస్థాయిలో ఎక్కడైనా నియంత్రికలు మరమ్మతుకు గురైతే వెంటనే నియంత్రికలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సంస్థ పరిధిలో దీర్ఘ కాలంగా పెండింగ్ లో వున్న విద్యుత్ బకాయిలను వసూలు చేసేందుకు ప్రాధాన్యతనివ్వాలన్నారు.

వినియోగదారులు విద్యుత్ అంతరాయాలు, సమస్యలపై టోల్ ఫ్రీ నంబరు: 1912 లేదా 1800 425 155333కు కాల్ చేయడం, చాట్ బోట్, 91333 31912 నంబరుతో వాట్సాప్ చాట్ ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా వాటిని త్వరితగతిన పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్లు కె.ఆర్. ఎస్. ధర్మజ్ఞాని, ఆర్. పద్మ, సూపరింటెండింగ్ ఇంజనీర్లు సురేంద్ర నాయుడు, విజయన్, రమణ, ఉమాపతి, సంపత్ కుమార్ లతోపాటు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అకౌంట్స్ విభాగపు అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



వందల కోట్ల విలువైన భూములు ఉన్నాయి. అసైన్డ్ భూముల యజమానులను బెదిరించి కారుచౌకగా కొట్టేసి, వాటిని ఫ్రీ హోల్డ్ చేసుకున్నట్లు రెవెన్యూ వర్గాలు చెబుతున్నాయి.

మరోవైపు ఇలా మరికొన్ని వందల ఎకరాలు పెద్దిరెడ్డి పరమయ్యాయి. బైరెడ్డిపల్లె మండలంలోని ఇద్దరు నేతలు పలమనేరు, పుంగనూరు, మదనపల్లె నియోజకవర్గాల్లో ఇదేవిధంగా అసైన్డ్ భూములను చేజిక్కించుకున్నారని వైఎస్సార్సీపీ శ్రేణులే అంటున్నాయి. ఈ ఐదేళ్లలో వారు కూడా రూ.వందల కోట్లకు పడగలెత్తారు. ప్రస్తుతం ఇటువంటి నాయక గణమంతా బెంగళూరుకు మకాం మార్చారు.

# ఘనంగా డాలర్స్ దివాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు







డాలర్స్ గ్రూప్ అధినేత, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. డాలర్స్ దివాకర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా చంద్రగిరి తిరుపతి శ్రీకాళహస్తి నియోజకవర్గం లో ఆయన అభిమానులు స్నేహితులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు డాలర్స్ గ్రూప్ కస్టమర్లు భారీగా కేకులు మిఠాయిలు పంచుతూ బాణాసంచాలు కాల్చి సంబరాలు చేసుకున్నారు, పేదలకు రోగులకు అన్నదాన రక్తదాన శిబిరాలు ఏర్పాటుచేశారు. తొండవాడ ముక్కోటి శివాలయం దగ్గర డాలర్స్ దివాకర్ రెడ్డి అమ్మగారైన రాజేశ్వరమ్మ గారు పాల్గొని సుమారు 600 మందికి అన్నదానం ఏర్పాటు చేశారు.

తిరుపతి రుయా మెటర్నటీ హాస్పిటల్ ఫిష్ మార్కెట్ సి రామాపురం దగ్గర ఆయన అభిమానులు ఆధ్వర్యంలో సుమారు 500 మందికి అన్నదానం చేశారు.

ఆయన అభిమానులు మాట్లాడుతూ డాలర్స్ దివాకర్ రెడ్డి గారు ఎంతోమంది పేద విద్యార్థులకు స్కూలు కాలేజీ ఫీజులు, కిడ్నీ బాధితులకు ప్రతినెలా ఉచితంగా మందుల పంపిణీ, జూడో క్రీడాకారులను ప్రోత్సహించడం, చెస్ టోర్నమెంట్లు నిర్వహించడం ఇంకా మరెన్నో సామాజిక కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు.

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శిగా చంద్రగిరి శ్రీకాళహస్తి నియోజకవర్గాలలో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయంలో తనదైన శైలిని ప్రదర్శించి కూటమి అభ్యర్థులను విజయ విజయతీరానికి చేర్చడానికి ఎంతగానో కృషి చేశారని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో డాలర్స్ దివాకర్ రెడ్డి అభిమానులు తెలుగుదేశం జనసేన పార్టీ కార్యకర్తలు డాలర్స్ గ్రూప్ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు....

# పెద్దిరెడ్డి చెరలో 236 ఎకరాలు – ఒక్కొక్కటిగా వెలుగుచూస్తున్న అక్రమాలు

**పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి భూ అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగుచూస్తున్నాయి.**



పెద్దిరెడ్డి ఆయన సతీమణి, కుమారుడి పేరుతో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో దాదాపు 236 ఎకరాలు ఉన్నాయని తేలింది. ఆయన తమ్ముడు, ఇతర కుటుంబసభ్యులు, అనుచరులు, బినామీల పేర్లతో ఉన్న భూములకు లెక్కలేదు.

వందల కోట్ల రూపాయల విలువైన అసైన్డ్ భూములు ఉన్నట్లు రెవెన్యూ రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. వీటితోపాటు బినామీల పేరిట ఉన్న భూ అక్రమాలు బయటకు రాకుండా చేసేందుకే మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో పకడ్బందీ ప్రణాళికతో అగ్ని ప్రమాద కథ నడిపారని తెలుస్తుంది.

మదనపల్లె సబ్ కలెక్టరేట్?లో జులై 21న జరిగిన దస్త్రాల దహనం ఘటన తర్వాత ప్రభుత్వం భూ కబ్జా ఆరోపణలు ఎదుర్కొంటున్న వారి పేరిట ఉన్న భూముల వివరాలు సేకరిస్తోంది. వెబ్‌ల్యాండ్ రికార్డుల ప్రకారం చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి, కుటుంబసభ్యుల పేరిట వివిధ సర్వే నంబర్లు, సబ్‌డివిజన్ల వారీగా ఉన్న భూముల వివరాలు సేకరించారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేరుతో 41 ఎకరాలు, మిథున్‌రెడ్డి పేరిట 23 ఎకరాలు, పెద్దిరెడ్డి భార్య స్వర్ణలత పేరిట 171 ఎకరాల భూమి ఉంది. పెద్దిరెడ్డి కుటుంబం ఆధీనంలో వందల ఎకరాలు: పుంగనూరు మండలం రాగానిపల్లె, మేలుపట్ల, భీమగానిపల్లె, చౌడేపల్లె మండలం దిగువపల్లె, పులిచెర్ల మండలం మంగళంపేట, వెంకటదాసరపల్లె, తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు గ్రామాల్లో ఈ భూములు ఉన్నాయి. అర్బన్ ల్యాండ్ సీలింగ్ చట్టం ప్రకారం మెట్ట భూములు 54 ఎకరాలు, మాగాణి 27 ఎకరాలకు మించి ఒక కుటుంబం వద్ద ఉండకూడదు. అయితే పెద్దిరెడ్డి కుటుంబం అజమాయిషీలో వందలాది ఎకరాల భూములు ఉన్నందున ఇవి చట్ట పరిధిలోనికి వస్తుందా? రాదా? అన్న దానిపై చిత్తూరు జిల్లా అధికారులు పరిశీలన చేస్తున్నారు. మరోవైపు పెద్దిరెడ్డి, మిథున్‌రెడ్డి ఎన్నికల అఫిడవిట్?లో ఈ వివరాలు వెల్లడించకపోవడాన్ని కూడా తీవ్రంగా పరిగణిస్తున్నారు.

పుంగనూరు మండలం రాగానిపల్లెలో అక్రమంగా క్రమబద్ధీకరించిన 882 ఎకరాల్లో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, అనుచరుల వాటానే దాదాపు 600 ఎకరాలని అంచనా. ఇందులో అధిక భాగం గత ఐదేళ్లలో ఆయన పరమైనట్లు తెలుస్తోంది. తంబళ్లపల్లె నియోజకవర్గంలో పెద్దిరెడ్డి తమ్ముడు, అనుచరుల పేర్లతో వందల ఎకరాలున్నట్లు సమాచారం. తిరుపతి జిల్లా ఏర్పేడు మండలంలోని పారిశ్రామికవాడ వికృతమాల గ్రామంలో పెద్దిరెడ్డి భార్య స్వర్ణలత పేరిట 27.7 ఎకరాల అసైన్డ్ భూమి ఉంది. ఇందులో 7.6 ఎకరాలు మాత్రమే కొనుగోలు చేసినట్లు రికార్డులు చెబుతున్నాయి. మిగతావన్నీ 2004-07 మధ్య అసైన్ చేసినవే.

వందల కోట్ల విలువైన భూములు: 1990ల నాటికే పెద్దిరెడ్డి కోట్లకు పడగలెత్తగా, ఆయన భార్యకు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఏ లెక్కన భూములు అసైన్ చేసిందన్నది తేల్చాల్సి ఉంది. తిరుపతి శివారు తిరుచానూరు పరిధిలోనూ ఆయనకు



# పేదవాడి సొంతింటి కల తెలుగుదేశంతోనే సాధ్యం




- తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చే సరికి ప్రభుత్వం ఖజానాలో పైసా లేదు. ఏ శాఖలో చూసినా అప్పులే కనపడుతున్నాయి తప్ప ఆదాయ వనరులు ఏమి లేవు.
- బాధ్యతలు చేపట్టిన మొదటి రోజే కీలకమైన ఐదు హామీలు అమలుకై ఐదు ఫైళ్లపై ముఖ్యమంత్రి చంద్రబాబు సంతకం చేశారు. వేలాదిమంది నిరుద్యోగులు, రైతులు, 65 లక్షల మంది పింఛనుదారులు, యువత, పేదలకు లబ్ధి చేకూరుతుంది.
- ఇలా ఇచ్చిన హామీలను ఒక్కక్కటిగా నెరవేర్చుకుంటూ పోతున్న ఎన్డీఏ సర్కార్ ఇప్పుడు మరో కీలక నిర్ణయం తీసుకుంది. హౌసింగ్ ఫర్ ఆల్ అనే నినాదంతో చంద్రన్న ప్రభుత్వం ముందుకు సాగుతుంది.
- 2014లో ప్రతీ పేదవాడికి ఇళ్లు కట్టించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు పీఎంఏవై కింద కేంద్ర వాటా రూ.1.80 లక్షలతో పాటు రాష్ట్ర వాటాగా గ్రామీణ ప్రాంతాల వారికి రూ.50 వేలు, పట్టణ ప్రాంతాల వారికి రూ.1 లక్ష సాయం అందించారు. తద్వారా 12 లక్షల మందికి లబ్ధి చేకూరింది.
- కానీ 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం పేదల కలలపై నీళ్లు పోసింది. పేదలందరికీ ఇళ్లు కట్టిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి పట్టాలు మాత్రమే ఇస్తాం ఇళ్లు మీరే కట్టుకోవాలని మాట తప్పింది.
- కేంద్ర సాయం రూ.1.80 లక్షలు తప్ప పేదల ఇంటి నిర్మాణానికి గత ప్రభుత్వం ఇచ్చింది సూన్యం. ఒక్క పట్టణ ప్రాంత లబ్ధిదారులకు ఉపాధి హామీ పథకం కింద రూ.30 వేలు అందించి చేతులు దులుపేసుకున్నారు.
- దాంతోపాటు కేంద్ర గృహ నిర్మాణాల కోసం ఇచ్చిన

రూ.5 వేల కోట్లను కూడా దారి మళ్లించారు. ఇళ్ళ స్థలాలకు పట్టణాల్లో 1.5 సెంటు. గ్రామాలలో 2 సెట్లు టీడీపీ ఇవ్వగా దాన్ని జగన్ రెడ్డి సెంటుకే కుదించాడు.

- తిరిగి తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడడంతో పేదల ఆశలు మరలా చిగురించాయి. పేదవాడి ఆశల మేరకే చంద్రబాబు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు లేని వారికి గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు అందజేయనున్నట్లు తెలిపారు.
- సొంత స్థలం ఉండి ఇళ్లు నిర్మించుకోలేని వారికి కూడా రాష్ట్ర ప్రభుత్వం సాయం చేయనుంది. పేద్ద 2 మధ్య తరగతి వారి కోసం 6 లక్షలు ఇంటి నిర్మాణానికి అందజేయనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.
- ఇందులో రాష్ట్ర ప్రభుత్వం వాటా 40% (రూ.1.50 లక్షలు) (రూ.2.50 లక్షలు) గా ఉంది. కేంద్ర ప్రభుత్వం వాటా 60%
- ఇళ్ల నిర్మాణంలో పేదలు ఇబ్బందులు పడకూడదనే సదుద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకన్నారు. వాటితో పాటు జర్నలిస్టులకు కూడా ఎన్డీఏ ప్రభుత్వం ఇళ్లు కట్టించి ఇవ్వనుంది.
- గత ప్రభుత్వం హాయంలో ఇళ్ల పట్టా వచ్చి ఇళ్లు నిర్మించుకోలేని స్థితిలో ఉన్న వారికి పీఎంఏవై 2.0
- పథకం వర్తించదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. అయినా వారిని ఒప్పించే దిశగా చంద్రబాబు
- మంతనాలు చేస్తున్నారు. ్న వాటితో పాటు కోర్టు వివాదం కారణంగా ఇళ్లు కట్టుకోలేకపోయిన అమరావతి, ఇతర ప్రాంతాల్లోని వారికి ఈ పథకం వర్తించేలా చర్యలు తీసుకుంటున్నాం.
- పీఎంఏవై-1.0 కింద పెండింగ్లో ఉన్న ఇళ్లను వంద రోజుల్లో 1.25 ఇళ్లను, ఏడాదితో మొత్తంగా 8.25 లక్షల ఇళ్లను పూర్తి చేసి పేదలకు అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుంది.
- కేంద్ర పథకాలను వినుయోగించి రహదారులు, విద్యుత్, త్రాగు నీరు వంటి మౌలిక వసతులను దశల వారిగా పూర్తి చేస్తాం.
- గత ప్రభుత్వం పూర్తి చేయకుండా నిలిపివేసిన ఇళ్లను నిర్మాణాలను కూడా పూర్తి చేసి పేదలకు అందిస్తాం. గత ప్రభుత్వం మాదిరిగా రద్దు చేసే యోచనలో కూటమి ప్రభుత్వం లేదు. ఇది గత ప్రభుత్వం మాదిరిగా రాక్షస ప్రభుత్వం కాదు పేదల పక్షపాత ప్రభుత్వం.

# పింఛన్లు పంపిణీని చేసిన మంత్రి సంధ్యా రాణి

జిల్లాలో ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్లు పంపిణీలో రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి గుమ్మిడి సంధ్యా రాణి పాల్గొన్నారు. గురువారం ఉదయం సాలూరు మున్సిపాలిటీలోహా 24వ వార్డు సచివాలయం ఎరకల వీధి, 18వ వార్డు సచివాలయం చిన్నకుమ్మరి వీధిలలో ఇంటింటికీ వెళ్లి పింఛన్లనుహా పంపిణీ చేసారు. సాలూరు మండలం జీగిరాం, పాచిపెంట మండల కేంద్రం ఎరుకల వీధిలోను

పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్లు సజావుగాహాపంపిణీకి ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందన్నారు. ఇంటింటికి పించన్లు పంపిణీ చేయడం జరుగుతుందని ఆమె స్పష్టం చేశారు.

రాష్ట్రంలో 64.82 లక్షల మందికి పింఛన్లు అందిస్తున్నామని ఇందుకు ప్రభుత్వం రూ.2737 కోట్లు విడుదల చేసిందని ఆమె అన్నారు.హా జిల్లాలో 1,43,398 పించన్లు ఉన్నాయని, వీటికి రూ.59.58 కోట్లు పంపిణీ చేస్తామని ఆమె చెప్పారు. రాష్ట్రంలో రూ.3 వీలుగా ఉన్న పింఛన్లను రూ.4 వేలకు పెంచడం జరిగిందని తెలిపారు. సామాజిక భద్రత, గౌరవం పించనుదారులకు లభించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్,హా మండల అధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



# తిరుమలలోని అన్ని హొటళ్లలో వ్యర్థాలను పారవేసేందుకు రెండు బిన్ల వ్యవస్థ తప్పనిసరి

**హొటళ్లలో తినుబండారాలపై ఫిర్యాదులు/ సూచనల పెట్టెను ఏర్పాటు చేయాలి - టీటీడీ ఈఓ**

తిరుమలకు వచ్చే భక్తులకు పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన ఆహారం అందించాలనే ఉద్దేశంతో పెద్ద, చిన్న హొటళ్లతో సహా అన్ని తినుబండారాల విక్రయ ప్రాంతాలలో వ్యర్థాలను తొలగించేందుకు రెండు చెత్త బిన్ల వ్యవస్థను నిర్వహించాలని టీటీడీ ఈవో శ్రీ జె. శ్యామలరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. భక్తుల నుండి అభిప్రాయాన్ని పొందడానికి ఫిర్యాదులు/సూచనల పెట్టెను ఏర్పాటు చేయాలన్నారు.

తిరుపతి శ్రీ పద్మావతి విశ్రాంతి భవనంలోని సమావేశ మందిరంలో పెద్ద, జనతా క్యాంటీన్లు, ఏపీటీడీసీ హొటళ్లపై సోమవారం జరిగిన సమీక్షా సమావేశంలో అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరి, జేఈఓలు శ్రీమతి గౌతమి, శ్రీ వీరబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, తిరుమలలోని అన్ని హొటళ్లలో చెత్తను తడిచెత్త, పొడి చెత్తగా సేకరించాలన్నారు. తమ హొటల్ ఆవరణలో పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా వ్యర్థ పదార్థాలను ఎప్పటికప్పుడు తరలించాలన్నారు. హొటళ్ళు ఆహార పదార్థాల ధరలతో ప్రదర్శన బోర్డులను ఏర్పాటు చేయడంతో పాటు క్రింది మార్గదర్శకాలను పాటించాలన్నారు. ఆహార పదార్థాలలో సింథటిక్ రంగులు/నిషేధించబడిన రంగులు ఉపయోగించలేదు. 12 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు టేస్ట్ ఎంహేన్సర్ తో చేసిన పదార్థాలు తినరాదు. హొటల్ లైసెన్స్ పొందిన వారు వాటిని ఎటువంటి సబ్ లీజుకు ఇవ్వలేదు.

అదేవిధంగా పెద్ద మరియు జనతా క్యాంటీన్లు తప్పనిసరిగా తమ హొటళ్ల పేర్లను ప్రదర్శించాలని ఆదేశించారు. సవరించిన ధరలను రెవెన్యూ విభాగానికి సమర్పించాలన్నారు.

"తిరుమలలోని అన్ని క్యాంటీన్‌ల వారికి ఆగస్టు 5 తర్వాత ఫుడ్ సేఫ్టీ డిపార్ట్‌మెంట్ శిక్షణ ఇస్తుందని, ఆ తర్వాత క్యాంటీన్లు, తినుబండారాలను తనిఖీ చేస్తామని తెలియజేశారు. వాటర్ బాటిళ్లు కూడా రూ.20కి మించి అమ్మకూడదని, తనిఖీ సమయంలో నిర్దేశించిన మార్గదర్శకాలను ఉల్లంఘించినట్లు తేలితే, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.



అనంతరం అన్నప్రసాదం, దాతల విభాగం, ఆరోగ్య శాఖకు సంబంధించిన కార్యకలాపాలు, సమస్యలను కూడా ఈవో సమీక్షించారు.

ఈ సమావేశంలో డిప్యూటీ ఈవోలు శ్రీ రాజేంద్ర కుమార్, శ్రీ సెల్వం, శ్రీమతి ఆశాజ్యోతి, అదనపు ఆరోగ్యశాఖ అధికారి డా. సునీల్ కుమార్, క్యాటరింగ్ ప్రత్యేక అధికారి శ్రీ శాస్త్రి, తదితరులు పాల్గొన్నారు.